**విలేకరులు కావలెను**

**పెన్ సత్తా తెలుగు దినపత్రిక**

ఆంధ్రప్రదేశ్ అన్ని జిల్లా లకి పెన్ సత్తా దినపత్రికలో పనిచేయుటకు జిల్లా స్టాఫ్ రిపోర్టర్లు, నియోజకవర్గ ఇంచార్జ్ లు, మండల రిపోర్టర్లు కావలెను. వార్తలు పెట్టే వారికే ప్రాధాన్యత.

ఫోన్ నెం : 9885315759



RNI:APTEL/2023/87729

# పెన్ సత్తా

ప్రశ్నించడం అందరి హక్కు...

PEN SATTA Telugu Daily





సంపుటి : 3 | సంచిక : 121 | ఎడిటర్ : చింతమనేని అనిల్ కుమార్ | మంగళవారం 23 సెప్టెంబర్ 2025 | పేజీలు : 08 | వెల : 03

Published from Vishakapatnam Circulated by Vijayawada, Ongole, Chittoor, Kadapa, Tirupati. Nandyal, Hyderabad, Ananthapur, Kurnool


# సాంకేతికతతోనే ప్రజలకు పాలన మరింత చేరువ

## పాలనలో డిజిటల్ ట్రాన్సఫర్మేషన్

## వాట్సప్ గవర్నెన్సు ద్వారా ఏపీలో 751 పౌరసేవలు.




- విశాఖలో 28వ జాతీయ ఈ-గవర్నెన్స్ సదస్సును ప్రారంభించిన సీఎం చంద్రబాబు
- వాట్సాప్ ద్వారా 751 పౌరసేవలు అందిస్తున్నట్లు వెల్లడి
- సాంకేతికతతోనే ప్రజల జీవితాల్లో మార్పు సాధ్యమని స్పష్టీకరణ
- ఐబీఎం, టీసీఎస్‌లతో కలిసి ఏపీలో క్వాంటం వ్యాలీ ఏర్పాటు చేస్తున్నట్లు ప్రకటన
- సంజీవని ప్రాజెక్టును దేశవ్యాప్తంగా అమలు చేసే అవకాశం ఉందని వ్యాఖ్య
- ఏపీకి సెమీ కండక్టర్ పరిశ్రమ కేటాయించినందుకు ప్రధానికి ధన్యవాదాలు




విశాఖపట్నం, సెప్టెంబర్ 22: విశాఖలో జరిగిన 28 వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో సీఎం చంద్రబాబు పాల్గొన్నారు. పాలనలో డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ అత్యంత ముఖ్యమైన అంశమని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు వ్యాఖ్యానించారు. సాంకేతికత తోనే ప్రజలకు పాలను మరింత చేరువ చేసే అవకాశం ఉంటుందని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర ఐటీ సమాచార మంత్రిత్వశాఖ ఆధ్వర్యంలో రెండు రోజుల పాటు నిర్వహించనున్న జాతీయ ఈ-గవర్నెన్సు సభకు సీఎం ముఖ్య అతిథిగా హాజరయ్యారు. సివిల్ సర్వీసెస్ -డిజిటల్ ట్రాన్సఫర్మేషన్ థీమ్ తో జరుగుతున్న 28 వ జాతీయ ఈ-గవర్నెన్సు సదస్సులో ముఖ్యమంత్రి ప్రసంగించారు. ప్రభుత్వ శాఖల ద్వారా అందే పౌర సేవలను మరింత సమర్థంగా నిర్వహించేందుకు ఆర్టిఫీషియల్ ఇంటెలిజెన్స్, సైబర్ సెక్యూరిటీ లాంటి సాంకేతికత కీలకమని సీఎం స్పష్టం చేశారు. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అనుసరిస్తున్న ఐటీ,

వివరాలు 2లో..

వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ...

## ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హతం?



- ఛత్తీస్‌గఢ్‌లోని నారాయణపూర్ జిల్లాలో భారీ ఎన్‌కౌంటర్
- భద్రతా బలగాల కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మృతి
- మృతుల్లో కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ ఉన్నట్లు సమాచారం
- ఘటనా స్థలం నుంచి ఏకే-47 రైఫిల్ స్వాధీనం
- ఇంకా కొనసాగుతున్న ఎదురుకాల్పులు

వివరాలు 2లో..

## జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం



అమరావతి, సెప్టెంబర్ 22: జీఎస్టీ సంస్కరణల తో మేడిన్ ఇండియా మరింత బలోపేతం అవుతోందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు పేర్కొన్నారు. బలమైన, సమతుల్యమైన సమాజ నిర్మాణమే తమ లక్ష్యమని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ఏపీ ప్రజలకు రూ.8 వేల కోట్ల లాభం కలుగుతుందని తెలిపారు. స్వదేశీ, మేకిన్ ఇండియా ప్రచారం మరింత ఊపందుకోవాలని సూచించారు. సోమవారం జీఎస్టీ సంస్కరణల పై ఏపీ అసెంబ్లీలో సీఎం చంద్రబాబు మాట్లాడారు. గృహోపయోగ వస్తువుల వినియోగం బాగా పెరుగుతోందని

వివరాలు 2లో..

## ప్రభుత్వ బడుల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టాలనేదే లక్ష్యం

- ప్రాథమిక విద్యకు నష్టం కలిగించిన జీఓ 117, 85లను రద్దు చేశామన్న మంత్రి
- 'ప్రతి తరగతికి ఒక టీచర్' విధానం అమలుకు కొత్త జీఓలు తెచ్చామని వెల్లడి
- 'మన బడి - మన భవిష్యత్తు'తో మౌలిక వసతుల కల్పన అన్న లోకేశ్
- బడి దూరంగా ఉంటే విద్యార్థులకు నెలకు రూ.600 రవాణా భత్యం ఇస్తున్నామన్న మంత్రి
- ఈ ఏడాది ఇప్పటికే 100 పాఠశాలల్లో పూర్తిస్థాయి అడ్మిషన్లు జరిగాయని వ్యాఖ్య



అమరావతి, సెప్టెంబర్ 22: అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి నో అడ్మిషన్ బోర్డులు పెట్టాలనేదే నా లక్ష్యం అని మంత్రి లోకేష్ అన్నారు. ప్రాథమిక పాఠశాలలను ప్రాథమికోన్నత పాఠశాలల్లో విలీనం అంశం పై సోమవారం నిర్వహించిన శాసనసభలో ఎమ్మెల్యే చదలవాడ అరవిందబాబు అడిగిన ప్రశ్నకు మంత్రి సమాధానమిచ్చారు. మన బడి-మన భవిష్యత్తు కార్యక్రమం కింద విద్యార్థుల సంఖ్య ఆధారంగా ఉపాధ్యాయుల నియామకం, గదుల నిర్మాణం చేపడుతున్నామని తెలిపారు. యువగళం పాదయాత్ర సందర్భంగా ఉపాధ్యాయులు పలు సమస్యలను తన దృష్టికి తీసుకొచ్చారని అన్నారు. ఒక తరగతికి ఒక ఉపాధ్యాయుడు ఉండాలనేది

వివరాలు 2లో..



## మెడికల్ కాలేజీల అంశం.. లోకేష్ కీలక వ్యాఖ్యలు

అమరావతి, సెప్టెంబర్ 22: మెడికల్ కళాశాలలు ప్రైవేట్‌పరం చేయడం లేదని.. కేవలం పీపీపీ మోడ్‌లో వెళ్తున్నామని మంత్రి నారా లోకేష్ వెల్లడించారు. సోమవారం అసెంబ్లీ లోని తన ఛాంబర్‌లో మీడియాతో నిర్వహించిన చిట్‌చాట్‌లో మంత్రి మాట్లాడుతూ రోడ్లు కూడా అదే విధానంలో చేస్తున్నామని అన్నారు. పులివెందులలో జగన్ కనీసం కాలేజీ కట్టలేదన్నారు. దీని పై అసెంబ్లీ, శాసన మండలిలో ప్రభుత్వ వైఖరి స్పష్టం చేస్తామని చెప్పారు. అమ్మ అన్నం పెట్టదు అడుక్కు తిననివ్వదు అన్నట్టు జగన్ వైఖరి ఉందని ఎద్దేవా చేశారు. 1994 లో చంద్రబాబు కాంగ్రెస్ వారి మాట వినుంటే స్టేట్‌లో ఇన్ని ఇంజనీరింగ్

వివరాలు 2లో..

## పవన్ కల్యాణ్ నిర్ణయంతో జనసేనలో చిచ్చు

మంగళగిరి, సెప్టెంబర్ 22: ఆంధ్రప్రదేశ్‌లో కూటమి ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నామినేటెడ్ పోస్టుల భర్తీ ప్రక్రియ జనసేన పార్టీలో తీవ్ర కలకలం రేపింది. ముఖ్యంగా, శ్రీకాళహస్తి ఆలయ ట్రస్ట్ బోర్డు చైర్మన్ పదవికి కొట్టే సాయి ప్రసాద్‌ను ఎంపిక చేయడం పై పార్టీ లోని సొంత నాయకులే తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేశారు. ఈ విషయంలో శ్రీకాళహస్తి నియోజకవర్గ

వివరాలు 2లో..




## పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురావొద్దు

- పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందన్న డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్
- పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శులతో సమీక్ష నిర్వహించిన పవన్ కల్యాణ్
- పిసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలనుకునే వారిపై అప్రమత్తంగా ఉండాలని సూచన



వివరాలు 2లో..

## ఏపీ ప్రభుత్వం పై కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ ప్రశంసలు



విశాఖపట్నం, సెప్టెంబర్ 22: ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పై కేంద్ర సహాయ మంత్రి జితేందర్ సింగ్ ప్రశంసలు కురిపించారు. ప్రజలకు మెరుగైన సేవలను కూటమి ప్రభుత్వం అందిస్తోందని వ్యాఖ్యానించారు. పరిపాలనలో సాంకేతిక జోడించడంతో ప్రజలకు పలు సేవలు

వివరాలు 2లో..


## ఏపీలో హెలికాప్టర్ల వాడకం పై వైసీపీ ఆరోపణలకు లోకేష్ ఘాటు కౌంటర్..!




మంగళగిరి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22: ఏపీలో అధికార ఎన్డీయే కూటమి, విపక్ష వైసీపీ మధ్య నేతల హెలికాప్టర్ల వాడకం పై మాటల యుద్ధం సాగుతోంది. సీఎం చంద్రబాబు, మంత్రి నారా లోకేష్, డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ భారీగా హెలికాప్టర్లను వాడుతున్నారని, ముఖ్యంగా ఏపీ-తెలంగాణ మధ్య వీరి ప్రయాణాలు ఎక్కువయ్యాయని వైసీపీ ఆరోపిస్తోంది. దీనికి ఇవాళ మంత్రి నారా లోకేష్ ఘాటు కౌంటర్ ఇచ్చారు. వైఎస్ జగన్ హెలికాప్టర్ల వాడకం లెక్కల్ని బయటపెట్టారు. చంద్రబాబు, లోకేష్ హెలికాప్టర్ల వాడకం పై ఇవాళ వైసీపీ ఓ ట్వీట్ చేసింది. ఇందులో కరో కరో జల్సా కరో.. మీ తండ్రి కొడుకులు..

వివరాలు 2లో..

## పార్ట్- 2 ఉంది పాక్ కు రాజ్ నాథ్ సింగ్ సంచలన వార్నింగ్



మొరాకో : ఆపరేషన్ సింధూర్ పై కేంద్ర రక్షణశాఖ మంత్రి రాజ్ నాథ్ సింగ్ కీలక వ్యాఖ్యలు చేశారు. ఆపరేషన్ సింధూర్-2, 3 ఉంటాయని హింట్ ఇచ్చారు. పాకిస్థాన్ మరోసారి ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడితే కచ్చితంగా మరింత ధీటుగా జవాబు ఇస్తామని స్పష్టం చేశారు. మొరాకో పర్యటనలో ఉన్న రాజ్ నాథ్ సింగ్ అక్కడి భారతీయులు ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొని కీలక వ్యాఖ్యలు చేశారు. టెర్రరిజం పై భారత్ వైఖరి ఎప్పటికీ మారదని.. ఉగ్రవాదాన్ని ఏరిపారేస్తామని అన్నారు. సరిహద్దుల్లో పాకిస్థాన్ దుశ్చర్యలకు పాల్పడితే వదిలే ప్రసక్తే లేదని తేల్చి చెప్పారు. ఈ మేరకు కేంద్ర రక్షణమంత్రి రాజ్ నాథ్ సింగ్ మరోసారి పాకిస్థాన్ కు స్ట్రాంగ్ వార్నింగ్ ఇచ్చారు.

వివరాలు 2లో..

## ప్రతి వర్గానికీ ప్రయోజనం




- జీఎస్టీ ఆదాతో అన్ని ప్రాంతాల అభివృద్ధికి దోహదం
- దేశ ప్రజలకు ప్రధాని బహిరంగ లేఖ

దిల్లీ: తమ ప్రభుత్వం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు ఖర్చులను తగ్గించి సమాజంలోని ప్రతి వర్గానికీ ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగిస్తాయని ప్రధానమంత్రి నరేంద్రమోదీ పేర్కొన్నారు. "ఈరోజు దేశవ్యాప్తంగా జీఎస్టీ సంస్కరణలు అమలులోకి వచ్చాయి. అవి ప్రజలపై అనుకూల ప్రభావం చూపడం ప్రారంభమైంది. జీఎస్టీ మిగులు సంబరాలకు అంకురార్పణ జరిగింది" అని భారతీయులందరినీ ఉద్దేశించి సోమవారం రాసిన లేఖలో ఆయన పేర్కొన్నారు. దీన్ని ఆయన సోషల్ మీడియాలో పోస్టు చేశారు. 2047 నాటికి

వివరాలు 2లో..

# జీఎస్టీ సంస్కరణలతో మేడిన్ ఇండియా మరింత బలోపేతం

మొదటి పేజీ తరువాయి
చెప్పుకొచ్చారు. దేశీయ ఉత్పత్తులు కొని దేశాభివృద్ధిలో భాగస్వాములు కావాలని దిశానిర్దేశం చేశారు. దసరా నుంచి దీపావళి వరకు జీఎస్టీ ఉత్సవాలు నిర్వహిస్తామని తెలిపారు. నాలుగు వారాల్లో జీఎస్టీ పై 65 సమావేశాలు ఏపీలో నిర్వహిస్తామని వెల్లడించారు. జీఎస్టీ సంస్కరణలు భవిష్యత్‌లో గేమ్ ఛేంజర్ అని ఉద్ఘాటించారు. జీఎస్టీ సంస్కరణలతో ప్రజల జీవితాల్లో అనేక మార్పులు వస్తాయని చెప్పుకొచ్చారు. స్వర్ణాంధ్ర దిశగా ముందుకెళ్లేందుకు జీఎస్టీ సంస్కరణలు దోహదం చేస్తాయని పేర్కొన్నారు సీఎం చంద్రబాబు. జీఎస్టీ పై ఓ యాక్షన్ ప్లాన్ రూపొందిస్తాం. సూపర్ జీఎస్టీ, సూపర్ సేవింగ్స్ అని ప్రధానమంత్రి నరేంద్ మోదీ అన్నారు. జీఎస్టీ ఫలితాలు పేదలు, అన్నివర్గాల స్టేక్ హోల్డర్‌లకు చేర్చాలి, దీనికి 30 రోజులు కార్యక్రమాన్ని ప్రారంభిస్తున్నాం, దీని అమలుకు ఒక కమిటీ వేశాం, హెచ్ఆర్డీ మంత్రి లోకేష్, ఆర్థిక మంత్రి పయ్యావుల కేశవ్, హోంమంత్రి వంగలపూడి అనిత, టూరిజం మంత్రి కందుల దుర్గేష్‌లతో ఈ కమిటీ వేశాం అన్నారు. జీఎస్టీ సంస్కరణలు భారత ఆర్థిక వ్యవస్థలో కొత్త దశకు నాంది పలుకుతున్నాయని ప్రధాని మోదీ అన్నారు. ఏపీకి సంబంధించి ప్రగతిశీల విధానాల ద్వారా పేద, మధ్యతరగతి జీవితాలను మార్చాలి. దీనికి సూపర్ జీఎస్టీ, సూపర్ సిక్స్, పీ 4 లు ఏపీని స్వర్ణాంధ్ర వైపు నడిపిస్తాయి. ప్రతి ఒక్కరికి, ప్రతి ఇంటికీ బెనిఫిట్ వస్తుంది, మన రాష్ట్రానికి రూ.8 వేల కోట్ల లబ్ది ఉంటుందని, చిన్న వ్యాపారులకు ప్రయోజనం కలుగుతుందన్నారు. దీనితో ఎంఎస్ఎంఈలకు ఊపు వస్తుందని, మేక్ ఇన్ ఇండియాకు దోహదం చేస్తుంది, మన బ్రాండ్‌లు అంతర్జాతీయ బ్రాండ్‌లు అవుతాయి, సెల్ఫ్ రిలయంట్ ఎకానమీకి ఇది దోహదం చేస్తుందన్నారు. భారతీయ ఉత్పత్తులను కొంటే అది కేవలం ఒక లావాదేవి మాత్రమే కాదు, అది మన సమాజ అభివృద్ధికి హామీ అని సీఎం చంద్రబాబు ఉద్ఘాటించారు. ఇంటింటికీ జీఎస్టీ కరపత్రాలు తీసుకెళ్లి అగ్రికల్చర్, ఇతర అంశాల్లో ఎలా లబ్ధి కలుగుతుందో వివరిస్తాం. జీఎస్టీ సవరణలతో డిజిటల్ ఇండియా, డిజిటల్ ఆంధ్రప్రదేశ్ సాధ్యం. 15 వేల గ్రామ సచివాలయాల్లో మీటింగ్‌లు పెట్టి అందరినీ ఇన్వాల్వ్ చేస్తాం, 10 వేల రైతు సేవా కేంద్రాల్లో కార్యక్రమాలు నిర్వహిస్తాం, అక్టోబర్ 7, 8 తేదీల్లో విద్యాసంస్థల్లో జీఎస్టీ గురించి వివరిస్తాం, అక్టోబర్ 9 న విలేజ్ హెల్త్ సెంటర్‌లు, వెల్ నెస్ సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం, బిల్డింగ్ వర్కర్లతో అక్టోబర్ 11 న 850 సెంటర్లలో కార్యక్రమం నిర్వహిస్తాం అన్నారు. విలేజ్ సెక్రటేరియట్, రైతు సేవా కేంద్రాల్లో ఎక్కడికక్కడ ఒక్కొక్కరినీ ఏర్పాటు చేసి విస్తృతంగా జనాల్లోకి తీసుకెళ్తాం. మీడియా, హోర్డింగ్స్, ఇంటర్వ్యూలు ఇవ్వడం, పాడ్ కాస్ట్ ఇంటర్వ్యూలు, సెలబ్రెటీలతో మాట్లాడించి అన్ని చేస్తాం. ఎమ్మెల్యేలు ఇచ్చే అంశాలను కూడా మంత్రి వర్గ ఉప సంఘం ఇంక్లూడ్ చేస్తుంది. ఈ సంవత్సరం బ్రహ్మాండంగా ఆనందంగా పండుగలను ప్రజలు చేసుకోవాలి అని సీఎం చంద్రబాబు పేర్కొన్నారు.

# పార్ట్- 2 ఉంది పాక్ కు రాజ్ నాథ్ సింగ్ సంచలన వార్నింగ్

మొదటి పేజీ తరువాయి
పాకిస్థాన్ ఎలాంటి దుశ్చర్యలకు పాల్పడినా ఉపేక్షించేది లేదని ఉగ్రవాద కార్యకలాపాలకు పాల్పడితే ఆపరేషన్ సింధూర్-2, 3 కూడా చూపిస్తామని హెచ్చరికలు జారీ చేశారు. ప్రస్తుతం మొరాకో పర్యటనలో ఉన్న ఆయన అక్కడి ఇండియన్స్ ఏర్పాటు చేసిన సమావేశంలో పాల్గొన్నారు. పాకిస్థాన్ వ్యవహార శైలి పైనే ఆపరేషన్ సింధూర్ పార్ట్-2, పార్ట్-3 ఉంటాయని తెలిపారు. ప్రస్తుతం రాజ్ నాథ్ సింగ్ మొరాకో పర్యటనలో ఉన్నారు. భారత రక్షణమంత్రి ఈ దేశంలో పర్యటించడం ఇదే తొలిసారి కావడం విశేషం. ఇక జమ్మూ కాశ్మీర్ అనంత్ నాగ్ జిల్లాలోని పహల్గామ్ లోయలో ఏప్రిల్ 22న ఉగ్రవాదులు జరిపిన మారణ హోమంలో 26 మంది అమాయక టూరిస్టులు ప్రాణాలు కోల్పోయారు. ఉగ్రవాదాన్ని పెంచి పోషిస్తున్న పాకిస్థాన్ ఈ ఘటన వెనకున్నట్లు తేలిన నేపథ్యంలో పాకిస్థాన్ పై భారత్ ఆపరేషన్ సింధూర్ చేపట్టింది. పాకిస్థాన్, పాకిస్థాన్ ఆక్రమిత కాశ్మీర్ లోని 9 కీలక ఉగ్ర స్థావరాల పై దాడులు చేసి వాటిని ధ్వంసం చేసింది. వందలాది మంది ఉగ్రవాదులను ఏరివేసింది. ఈ విషయాన్ని భారత రక్షణశాఖ ఆ సమయంలో అధికారికంగా వెల్లడించింది. ధ్వంసమైన ఉగ్రవాద స్థావరాలు ఇలా ఉన్నాయి. ముజఫరాబాద్ లోని సవాయ్ నాలా క్యాంప్, ముజఫరాబాద్ లోని సిద్నా బిలాల్ క్యాంప్, కోట్లీలోని గుల్ పూర్ క్యాంప్, భీంబర్ లోని బర్నాలా క్యాంప్, కోట్లీలోని అబ్బాస్ క్యాంప్, సియాల్ కోట్ లోని సర్జాల్ క్యాంప్, సియాల్ కోట్ లోని మెహమూనా జోయా క్యాంప్, మురిద్ కే లోని మార్కాజ్ టైబా క్యాంప్, బహావల్ పుర్ లోని మార్కజ్ సుభానల్లా క్యాంప్.. ఉన్నాయి. వీటిని భారత్ పూర్తిగా ధ్వంసం చేసింది.

# సాంకేతికతతోనే ప్రజలకు పాలన మరింత చేరువ

మొదటి పేజీ తరువాయి
ఈ - గవర్నెన్సు అంశాలతో పాలనలో మార్పులు వచ్చాయని ముఖ్యమంత్రి అన్నారు. కమ్యూనికేషన్ సంస్కరణల ద్వారా ప్రజా జీవనంలోనూ విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయని స్పష్టం చేశారు. సాంకేతికతను అందిపుచ్చుకుని గతం లోనే ఉమ్మడి ఏపీలో ఈ-సేవ, మీ-సేవ ద్వారా ప్రభుత్వ శాఖలు అందించే పౌర సేవలను ప్రజల దగ్గరకు తీసుకెళ్లామని సీఎం అన్నారు. ఈ-ఫైల్స్, ఈ-కేబినెట్ లాంటి అంశాలతో వేగంగా నిర్ణయాలు తీసుకునేందుకు ఆస్కారం ఏర్పడిందని అన్నారు. అలాగే ఈ వ్యవస్థలను అమలు చేసే సమయంలో సైబర్ సెక్యూరిటీ కూడా అత్యంత కీలకమని స్పష్టం చేశారు. ఐటీ తో వచ్చిన విస్తృత ప్రయోజనాలను అందిపుచ్చు కోగలుగుతున్నామని అన్నారు. ఈ ప్రక్రియను మరింతగా ముందుకు తీసుకెళ్లేందుకు మనమిత్ర వాట్సప్ గవర్నెన్సును అమలు చేస్తున్నామని సీఎం వివరించారు. మొత్తం 751 పౌరసేవల్ని వాట్సప్ ద్వారా పౌరులకు అందిస్తూ పాలనను వారి మొబైల్ ఫోన్ల వరకూ తీసుకెళ్లామని స్పష్టం చేశారు. మరో వైపు సాంకేతికత కారణంగా పొరుగు రాష్ట్రాల తోనూ పోటీ పెరిగిందని సీఎం అన్నారు. సంజీవని ప్రాజెక్టు దేశవ్యాప్తంగా అమలుకు అవకాశం:
ఆంధ్రప్రదేశ్ లో ఐబీఎం, టీసీఎస్, ఎల్ అండ్ టీ సంస్థలతో కలిసి క్వాంటం వ్యాలీని ఏర్పాటు చేస్తున్నామని సీఎం వెల్లడించారు. క్వాంటం కంప్యూటర్ సేవలను ప్రభుత్వాలు, విద్య, వైద్య సంస్థలు వినియోగించుకునే అవకాశం ఉందని సీఎం సూచించారు. క్వాంటం వ్యాలీతో ఇక్కడ ఓ ఎకో సిస్టం ఏర్పాటు అవుతోందని సీఎం తెలిపారు. క్వాంటం కంప్యూటర్లు, పరికరాల తయారీ సంస్థలు కూడా పెట్టుబడులతో ముందుకు వచ్చాయని ముఖ్యమంత్రి వివరించారు. టెక్నాలజీ పరంగా సేవలు, ఉద్యోగాలు, ఉత్పాదన తదితర రంగాలు కూడా వేగంగా మారుతున్నాయని ఈ పరిస్థితుల మధ్య వచ్చే 10 ఏళ్ల కాలం మన దేశానికి అత్యంత కీలకమని ముఖ్యమంత్రి అన్నారు. ప్రధాని మోదీ ఇచ్చిన స్వదేశీ ఉత్పత్తుల నినాదాన్ని స్వాగతిస్తున్నట్టు తెలిపిన ముఖ్యమంత్రి. దానికి అనుగుణంగా దేశంలో తయారయ్యే ఉత్పత్తులు గ్లోబల్ బ్రాండ్స్ గా మారాలన్నారు. ఏపీలో వైద్య సేవలను టెక్నాలజీతో అనుసంధానం చేసే సంజీవని ప్రాజెక్టు చేపట్టామని ముఖ్యమంత్రి వెల్లడించారు. బిల్ గేట్స్ ఫౌండేషన్ తో కలిసి డిజిటల్ హెల్త్ రికార్డులను రూపొందిస్తున్నామని త్వరలో ఈ వ్యవస్థను మొత్తం దేశానికీ అమలు చేసేందుకు అస్కారం ఉందని అన్నారు. సాంకేతికతను అందిపుచ్చుకుని ప్రజలకు ఏమేరకు ఈజ్ ఆఫ్ లివింగ్ ను చేరువ చేశామన్న అంశాన్ని దృష్టిలో ఉంచు కోవాలని సీఎం చంద్రబాబు సూచించారు. గతంలో బీపీఓ విధానాన్ని అందిపుచ్చుకోవటం ద్వారా పెద్ద ఎత్తున యువతకు ఉద్యోగ అవకాశాలు లభించాయని ఇప్పుడు కొన్ని యాప్ ల ద్వారా వచ్చే ఆర్థిక ప్రయోజనాలు విదేశాలకు వెళ్తున్నాయని ముఖ్యమంత్రి అన్నారు. దీని పై దృష్టి పెట్టాల్సిన అవసరం ఉందని అన్నారు. టెక్నాలజీలో మరో కీలకమైన అంశంగా సెమికండక్టర్ల పరిశ్రమ పైనా దృష్టి పెట్టాలని అన్నారు. ఓ సెమీ కండక్టర్ పరిశ్రమను ఏపీకి కేటాయించటం పై ప్రధానికి సీఎం ధన్యవాదాలు తెలిపారు. సమీప భవిష్యత్తులో స్పేస్, డ్రోన్, ఎలక్ట్రానిక్ సిటీ, మెడ్ టెక్ పార్కుల ద్వారా జాతీయ అభివృద్ధిలో ఏపీ కూడా ప్రధాన భాగస్వామి అవుతుందని సీఎం అన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా డిజిటల్ ఏపీ సంచికను ముఖ్యమంత్రి ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో సీఎస్ కె.విజయానంద్ తో పాటు కేంద్ర ఐటీ మంత్రిత్వశాఖ, రాష్ట్ర ప్రభుత్వ ఉన్నతాధికారులు హాజరయ్యారు.

## ఏపీ ప్రభుత్వం పై కేంద్ర మంత్రి జితేందర్ సింగ్ ప్రశంసలు

మొదటి పేజీ తరువాయి
త్వరితగతిన అందుతాయని చెప్పుకొచ్చారు. సాంకేతిక విధానాన్ని పరిపాలన పద్ధతుల్లో వినియోగించడంతో అవినీతికి ఆస్కారం ఉండదని పేర్కొన్నారు. 28%ఎ%వ ఈ-గవర్నెన్స్ జాతీయ సదస్సు అవార్డ్స్ సెషన్‌లో ముఖ్య అతిథిగా జితేందర్ సింగ్ పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో విశాఖపట్నం ఎంపీ శ్రీ భరత్, రాష్ట్ర, జిల్లా అధికారులు పాల్గొన్నారు. జాతీయ స్థాయిలో ఈ గవర్నెన్స్‌లో భారత వాతావరణ శాఖ, జాతీయ రహదారుల శాఖ, సిక్కిం పరిపాలన అమిన్ విభాగాలు ప్రతిభ చూపాయి. గుజరాత్ ప్రభుత్వం, కేరళ రూరల్ వాటర్ విభాగాలతోపాటు పలు ప్రభుత్వ సంస్థలకు అవార్డులను జితేందర్ సింగ్ అందజేశారు. ఈ సందర్భంగా జితేందర్ సింగ్ ప్రసంగించారు. త్వరలో భోగాపురం అంతర్జాతీయ ఎయిర్ పోర్టు పూర్తవుతుందని చెప్పుకొచ్చారు జితేందర్ సింగ్.
జీఎస్టీ తగ్గింపుతో దేశ ప్రజలు సంతోషాన్ని వ్యక్తం చేస్తున్నారని తెలిపారు. నూతన జీఎస్టీ సవరణలతో పాలన సౌలభ్యంతో పాటు పారదర్శకమైన సర్వీసులను అందించడానికి వీలుంటుందని కేంద్ర సహాయ మంత్రి జితేందర్ సింగ్ ఉద్ఘాటించారు.

## పవన్ కల్యాణ్ నిర్ణయంతో జనసేనలో చిచ్చు

మొదటి పేజీ తరువాయి
మాజీ ఇన్‌ఛార్జి వినూత కోట ఏకంగా పార్టీ అధినేత పవన్ కళ్యాణ్‌కు బహిరంగ లేఖ రాశారు. కొట్టే సాయి ప్రసాద్ పై తీవ్ర ఆరోపణలు చేసిన వినూత కోట, మహిళలంటే కనీస గౌరవం లేని వ్యక్తికి పవిత్ర పుణ్యక్షేత్రం అయిన శ్రీకాళహస్తి ఆలయ చైర్మన్ పదవి ఇవ్వడం సమంజసం కాదు అని ప్రశ్నించారు. గతంలో తన పై జరిగిన రాజకీయ కుట్రలో సాయి ప్రసాద్ ఒక కీలక వ్యక్తి అని, ఈ విషయాన్ని పార్టీ కేంద్ర కార్యాలయానికి, పవన్ కళ్యాణ్ కు, నాదెండ్ల మనోహర్‌కు ఆధారాలతో సహా తెలియజేశానని వినూత కోట తన లేఖలో పేర్కొన్నారు. తనను రాజకీయాలకు దూరం చేయడానికి కుట్రలు పన్నిన వ్యక్తికి ఇంత పెద్ద పదవి ఇవ్వడం పై ఆమె తీవ్ర అభ్యంతరం తెలిపారు. నియోజకవర్గంలో ఎన్నో ఏళ్లుగా కష్టపడుతున్న

అర్హులైన నాయకులు చాలా మంది ఉన్నారని, వారిని గుర్తించి పదవులు ఇవ్వాలని ఆమె పవన్ కళ్యాణ్‌కు విజ్ఞప్తి చేశారు. తన నిర్ణయాన్ని పునరాలోచించు కోవాలని కోరారు. త్వరలో ఈ వివాదానికి సంబంధించిన అన్ని ఆధారాలను మీడియా

ముందు పెడతానని వినూత కోట సంచలన ప్రకటన చేయడంతో, ఈ వ్యవహారం ఇప్పుడు జనసేన పార్టీలో అంతర్గత విభేదాలకు అద్దం పడుతోంది. పవన్ కళ్యాణ్ ఈ వివాదాన్ని ఎలా పరిష్కరిస్తారనేది ఆసక్తికరంగా మారింది.

## వారోత్సవాల వేళ మావోయిస్టులకు భారీ ఎదురుదెబ్బ... ఎన్‌కౌంటర్‌లో అగ్రనేత హతం?

:మావోయిస్టు పార్టీ ఆవిర్భావ వారోత్సవాలు జరుపుకుం టున్న సమయంలో ఆ పార్టీకి గట్టి ఎదురుదెబ్బ తగిలింది. ఛత్తీస్‌గఢ్‌లో భద్రతా బలగా లకు, మావోయిస్టులకు మధ్య జరిగిన భీకర ఎదురు కాల్పుల్లో ఇద్దరు మావోయిస్టులు మరణించారు. మృతుల్లో మావోయిస్టు పార్టీ కేంద్ర కమిటీ సభ్యుడు వికల్ప్ కూడా ఉన్నట్లు బలమైన ప్రచారం జరుగుతోంది.వివరాల్లోకి వెళితే, నారాయణపూర్ జిల్లాలోని అబూజ్‌మాడ్ అటవీ ప్రాంతంలో మావోయిస్టులు ఉన్నారన్న సమాచారంతో భద్రతా బలగాలు కూంబింగ్ చేపట్టాయి. ఈ క్రమంలో బలగాలకు, మావోయిస్టులకు మధ్య ఎదురుకాల్పులు మొదలయ్యాయి. ఈ ఆపరేషన్‌లో ఇద్దరు మావోయిస్టులు హతమయ్యారు. వీరిలో ఒకరు కీలక నేత వికల్ప్ అని అధికారులు అనుమానిస్తున్నారు.ఈ ఘటనపై బస్తర్ ఐజీ సుందర్ రాజ్ స్పందించారు. ఘటనా స్థలం నుంచి ఒక ఏకే-47 రైఫిల్‌తో పాటు మరికొన్ని ఆయుధాలను స్వాధీనం చేసుకున్నట్లు ఆయన ధృవీకరించారు. ప్రస్తుతం ఆ ప్రాంతంలో ఎదురుకాల్పులు ఇంకా కొనసాగుతున్నాయని, ఆపరేషన్ పూర్తయ్యాక మరిన్ని వివరాలు వెల్లడిస్తామని ఆయన తెలిపారు. పార్టీ వారోత్సవాల సమయంలో కీలక నేత హతమయ్యాడన్న వార్త మావోయిస్టు వర్గాల్లో కలకలం రేపుతోంది.

## ప్రతి వర్గానికీ ప్రయోజనం

- మొదటి పేజి తరువాయి
'వికసిత భారతాన్ని' ఆవిష్కరించాలన్న లక్ష్యాన్ని సాధించేందుకు ఈ సంస్కరణలు అనివార్యమయ్యాయని తెలిపారు. "ఈ సంవత్సరం పండగ సీజన్ మరో సంతోషాన్ని తెచ్చిపెట్టింది. మేం ప్రవేశపెట్టిన జీఎస్టీ సంస్కరణలు రైతులు, మహిళలు, యువత, పేద, మధ్య తరగతి ప్రజలు, వ్యాపారులకు ప్రత్యక్షంగా ప్రయోజనం కలిగిస్తాయి. దుకాణదారులు జీఎస్టీ సంస్కరణలకు పూర్వం, తరువాత అంటూ ధరల బోర్డులు పెట్టడం ఆనందంగా ఉంది. రూ.12 లక్షల వార్షిక ఆదాయం వరకూ ఆదాయపన్నును సున్నా శాతానికి తగ్గించడం ద్వారా ప్రజలకు ప్రయోజనం కలిగించాం. ఆదాయపన్ను రాయితీ, జీఎస్టీ సంస్కరణల్ని కలిపితే దేశ ప్రజలకు రూ.2.5 లక్షల కోట్లు ఆదా అవుతున్నాయి. 2017లో ప్రారంభమైన జీఎస్టీ.. ప్రజలు, వ్యాపార సంస్థలను బహుళ పన్నుల జాలం నుంచి విముక్తి కలిగించింది. తాజా సంస్కరణలు 'ఆత్మనిర్భర్ భారత్' ఆవిష్కారానికి దోహదపడతాయి. దుకాణదారులు, వ్యాపారులు భారత్‌లో ఉత్పత్తయిన వస్తువుల్ని మాత్రమే విక్రయించాలి. ఈ పండగ సీజన్‌లో జీఎస్టీ ఆదా ఉత్సవాన్ని జరుపుకొందాం" అని మోదీ పిలుపునిచ్చారు.

## ప్రభుత్వ బడుల్లో నో అడ్మిషన్ బోర్డు పెట్టాలనేదే లక్ష్యం

మొదటి పేజీ తరువాయి
తమ లక్ష్యం అని చెప్పారు. పాఠశాల భవనాల నిర్మాణం కోసం దాతల సహకారం కోరుతున్నామన్నారు. భవనాల పై దాతల పేర్లు ఉండేలా చూస్తామన్నారు. ప్రభుత్వ పాఠశాలల్లో మంచి ఫలితాలు రావాలనేది తమ ఉద్దేశం అని అన్నారు. అన్ని ప్రభుత్వ బడుల్లో సీట్లు నిండి నో అడ్మిషన్ బోర్డులు పెట్టాలనేదే తన లక్ష్యం అని స్పష్టం చేశారు. ప్రస్తుతం రాష్ట్రంలో సుమారు వంద బడుల్లో అలాంటి పరిస్థితి ఉంది అని మంత్రి లోకేష్ వివరించారు.

## ఏపీలో హెలికాప్టర్ల వాడకం పై వైసీపీ ఆరోపణలకు లోకేష్ ఘాటు కౌంటర్..!

మొదటి పేజీ తరువాయి
పని బాగుంది.. ప్రజల సొమ్ముతో ప్రత్యేక విమానాలు వేసుకుని షేర్ ఆటోల మాదిరి ఇష్టానుసారం షికార్లు చేస్తున్నారు. రైతులు, విద్యార్థులు ఎవరు ఎలా అల్లాడిపోతున్నా మీ జల్సాలకు మాత్రం లోటు లేదులే ఎవడబ్బ సొమ్మని ప్రత్యేక విమానాల్లో 70 సార్లు హైదరాబాద్ వెళ్లారు తండ్రీ, కొడుకులు రాష్ట్రానికి భారమే తప్ప ఎవరికీ పైసా ప్రయోజనం లేదు. ఇక డిప్యూటీ సీఎం పవన్ కళ్యాణ్ ఆంధ్రాలో కన్నా హైదరాబాద్ లోనే ఎక్కువ ఉంటూ ఇప్పటికే 122 సార్లు ప్రత్యేక విమానాల్లో షికార్లు చేశారు. మీ ముగ్గుర్ని సుఖపెట్టడానికి రాష్ట్ర ప్రజలు కష్టించి పన్నులు కడుతున్నారంటూ వైసీపీ ట్వీట్ చేసింది. దీని పై మంత్రి నారా లోకేష్ తీవ్రంగా స్పందించారు. జగన్ వాడిన ప్రత్యేక హెలికాప్టర్, విమానం ఖర్చు రూ.220 కోట్లు దాటిందన్నారు. లీజుకు తెచ్చిన చాపర్‌తో చంద్రబాబు సమయం, ఖర్చు ఆదా చేస్తున్నారని లోకేష్ తెలిపారు. చంద్రబాబు 15 నెలల్లో చేసిన పర్యటనలు జగన్ 5 ఏళ్లలోనూ చేయలేదన్నారు. లీజుకు తెచ్చిన చాపర్ ఖర్చు ఐదేళ్లకు రూ.100 కోట్లు అవుతుందేమో అన్నారు. జగన్ పాల్గొనే ప్రభుత్వ కార్యక్రమం ఖర్చు రూ.7 కోట్లు అయ్యేదన్నారు. చంద్రబాబు పాల్గొనే ప్రభుత్వ కార్యక్రమం ఖర్చు రూ.25 లక్షలే అన్నారు. జగన్ చేసిన అనవసర ఖర్చులు చాలావరకు తగ్గించామని మంత్రి నారా లోకేష్ స్పష్టం చేశారు.

## మెడికల్ కాలేజీల అంశం.. లోకేష్ కీలక వ్యాఖ్యలు

మొదటి పేజీ తరువాయి
కళాశాలలు వచ్చేవా అని ప్రశ్నించారు. అదే ప్రిజనరీ, విజనరీకి ఉన్న తేడా అని అన్నారు. విశాఖకు త్వరలో టీసీఎస్ వస్తుందని, ఇప్పటికే టీసీఎస్‌లో రిక్రూట్మెంట్ ప్రారంభమైందని తెలిపారు. జీఎస్టీ కొత్త విధానం వల్ల ప్రజల కొనుగోలు శక్తి పెరుగుతుందని. దీని ద్వారా సొసైటీ లోకి డబ్బు వస్తుందన్నారు. అలాగే ఆర్థిక పురోగతి ఉంటుందని, ఫలితంగా పన్ను చెల్లింపు కూడా ఉంటుందని వెల్లడించారు. మూడు నెలల్లో కాలేజీ ఫీజ్ రీయింబర్స్ మెంట్ మూడు బకాయిలు వెంటనే చెల్లిస్తామని ప్రకటించారు. జగన్ హయాం లోని మూడు నెలలు బకాయిలు ఏం చేయాలనేది త్వరలోనే నిర్ణయిస్తామని తెలిపారు. తమ హయాంలో ఉన్న మూడు నెలలు క్లియర్ చేసి ఆ తరువాత టైమ్ షెడ్యూల్‌లో ఇచ్చేస్తామని మంత్రి వెల్లడించారు. ప్రతీ విద్యా సంవత్సరం ప్రారంభంలో డీఎస్సీ ఉంటుందని ప్రకటించారు. పరిశ్రమలకు అవగాహన ఒప్పందం చేసుకోవడం కాదని, వెంటనే గ్రౌండ్ చేయడం పై దృష్టి పెట్టామన్నారు. పరిశ్రమలు తీసుకొచ్చేందుకు తాము మూడు సూత్రాలు చెబుతున్నామని చెప్పారు. చంద్రబాబు విజినరీ, సమర్థ నాయకత్వం, స్పీడ్ ఆఫ్ డూయింగ్ బిజినెస్, చంద్రబాబు బ్రాండ్ ఇమేజ్‌లను తాము విదేశాల్లో చెబుతున్నామన్నారు మంత్రి. టీసీఎస్‌కు మిలీనియం బ్లాక్‌లో ఇచ్చామని, మిగతా కంపెనీలకూ తాము అలానే ఇస్తున్నామని తెలిపారు.
పరకామణిలో చోరీ దేవుడే బయటకు తీశారు: 29 ఏప్రిల్ 2023న రాత్రి 11 గంటలకు తిరుపతి పరకామణిలో చోరీ జరిగిందని, మరుసటి రోజు వెంటనే చార్జిషీట్ వేశారని, అంటే వెంటనే చార్జిషీట్ సిద్ధం చేసుకున్నారని తెలిపారు. పైగా ఇంత పెద్ద నేరానికి 41 సీఆర్పీసీ నోటీస్ ఇచ్చారన్నారన్నారు. ఇప్పుడు దేవుడే బయటకు తీశారని అన్నారు. పరకామణి చోరీ పై త్వరలో సిట్ విచారణకు నియమిస్తామని వెల్లడించారు. పరకామణి చోరీ దొంగలను దేవుడు కూడా వదలలేదని, అందుకనే బయటకు వచ్చిందన్నారు. అసలు తిరుమల ప్రసాదం లడ్డూ తయారీలో కల్తీ నెయ్యి వాడటం ఏమిటి, అసలు నెయ్యిలో నెయ్యే లేదని తేల్చారని మంత్రి నారా లోకేష్ పేర్కొన్నారు.

## పారిశ్రామికవేత్తలు పారిపోయే పరిస్థితి తీసుకురావొద్దు

పర్యావరణ పరిరక్షణకు కట్టుబడి ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని, అదే సమయంలో పరిశ్రమల అభివృద్ధికి అడ్డుపడే విధంగా వ్యవహరించకూడదని ఆంధ్రప్రదేశ్ డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పర్యావరణ, అటవీ శాఖ ముఖ్య కార్యదర్శులతో అసెంబ్లీలోని తన ఛాంబర్‌లో నిర్వహించిన సమీక్ష సమావేశంలో ఆయన ఈ వ్యాఖ్యలు చేశారు. ఇదే క్రమంలో టీడీపీ ఎమ్మెల్యే బొండా ఉమామహేశ్వరరావు చేసిన ఆరోపణలపైనా మరోసారి సమీక్షించారు.
పీసీబీ (కాలుష్య నియంత్రణ మండలి) కీలక భూమిక పోషించాలన్న ఉద్దేశంతో ఇప్పటికే దిశానిర్దేశం చేసినట్లు పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. పీసీబీని అడ్డుపెట్టుకొని వ్యక్తిగత ప్రయోజనాలు పొందాలనుకునే వారిపై అప్రమత్తంగా ఉండాలని సూచించారు. పరిశ్రమలకు అనుకూల వాతావరణాన్ని కల్పించేందుకు చర్యలు తీసుకుంటూనే, కాలుష్య నియంత్రణ నిబంధనలను కఠినంగా అమలు చేయాలని ఆయన ఆదేశించారు."పెట్టుబడులు వచ్చేలా ప్రోత్సహించాలి. కానీ పారిశ్రామికవేత్తలు భయపడి పారిపోయే పరిస్థితులు రాకూడదు" అని పవన్ కల్యాణ్ పేర్కొన్నారు. గతంలో జరిగిన ఎల్జీ పాలిమర్స్ వంటి ప్రమాదాలు మళ్లీ జరగకూడదని, ప్రజల ప్రాణాలకు ముప్పు వచ్చే స్థితిని సహించేది లేదని హితవు పలికారు.విశాఖపట్నం ప్రాంతంలో ఉన్న ఫార్మా సంస్థలపై పర్యవేక్షణ పెంచాలని, కాలుష్య నియంత్రణలో ఆధునిక సాంకేతిక పరిజ్ఞానం వినియోగించాలని సూచించారు. పీసీబీ సిబ్బంది పనితీరుపై సమగ్ర నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. భావితరాలకు శుభ్రమైన గాలి, నీరు అందించడమే తమ ప్రభుత్వ లక్ష్యమని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు.

# పంచకర్ల, బండారు ఆధ్వర్యంలో మంత్రి ఫరూక్ ను కలిసిన దేవాడ రైతులు



**పెందుర్తి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:**నియోజకవర్గం జీవీఎంసీ 77 వ వార్డు లోని దేవాడ గ్రామానికి చెందిన ముస్లింలు, హిందువులు, మైనారిటీలు పెందుర్తి ఎమ్మెల్యే పంచకర్ల రమేష్ బాబు, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో సోమవారం అమరావతిలో మైనారిటీ శాఖ మంత్రి ఎన్ఎండి ఫారుక్ ను కలిశారు. ఈ సందర్భంగా వారు మంత్రికి వినతి పత్రం అందజేసి, తమ సమస్యలను వివరించారు. ఎన్నో ఏళ్లుగా సుమారు 18 గ్రామాల ప్రజలు 3,000 ఎకరాల భూమిలో నివసిస్తున్నా పూర్తి హక్కులు పొందలేక పోతున్నామని తెలిపారు. 2008 వ సంవత్సరంలో ప్రభుత్వ జీవో నెంబరు 10 ఇచ్చి ఈ భూముల పై పూర్తి హక్కు వక్ఫ్ బోర్డు కు కల్పించడం వలన దేవాడ రెవిన్యూ గ్రామ పరిధిలో ఉన్న భూములు పై ఆధారపడి నివసిస్తున్న 18 గ్రామాల ప్రజలు, రైతులు కుటుంబాలు పూర్తిగా జీవనోపాధి కోల్పోవడం జరిగిందని వివరించారు. అభివృద్ధి పరంగా హుదూద్ తుఫాన్ సమయంలో వక్ఫ్ భూములలో ఉన్న రైతులకు సుమారు 3,000 ఎకరాలకు పంట నష్టం పరిహారం ఇవ్వలేదని, గృహ నిర్మాణ పథకంలో ఇల్లు మంజూరులు చేయడం లేదని తెలియజేశారు. అదేవిధంగా ఈ భూములలో సాగు చేసే రైతులకు వ్యవసాయానికి సంబంధించిన ఎటువంటి సబ్సిడీలు గానీ, బోర్లు గానీ, పనిముట్లు గాని, రాయితీలు గాని కల్పించడం లేదన్నారు. హిందుజా పరిశ్రమ రైల్వే లైన్ నిమిత్తం సేకరించిన భూములకు నష్టపరిహారం కూడా చెల్లించలేదని వారు వివరించారు. వక్ఫ్ భూముల పై పంజాబ్, హర్యానాలో సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు ప్రకారం ఏ విధమైన పద్ధతి అనుసరిస్తున్నారో దాన్ని మన రాష్ట్రంలో కూడా అమలు చేయాలని వారు కోరారు. ఈ భూములలో పరిశ్రమలకు ఇచ్చిన విధంగా రైతులు చిన్నచిన్న కుటీర పరిశ్రమలు పెట్టుకోవాలని వారికి రిజిస్ట్రేషన్ సదుపాయం కల్పించాలన్నారు. అదే విధంగా ఈ భూములలో ఉన్న గ్రామ కంటాల్లో ఇప్పటికే నివసిస్తున్న ప్రజలకు ఇళ్ల పట్టాలు మంజూరు చేయవలసిందిగా మంత్రిని కోరారు. దానికి ఆయన సానుకూలంగా స్పందించి దీని పై వెంటనే చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో జనసేన వార్డు అధ్యక్షులు కాకి బాబు, టిడిపి అధ్యక్షులు అచ్చిల నాయుడు, సీనియర్ నాయకులు మంత్రి రవి, వార్డు టిడిపి ఉపాధ్యక్షులు సర్వరే ఆలం (రాజా), మైనార్టీ నాయకులు బాబా, సత్తార్, రజాక్, సిరాజ్, హాఫీజ్, అహమ్మద్, అన్సర్ తదితరులు పాల్గొన్నారు.

# ప్రేక్షకులును ఆకట్టుకున్న పాదుకా పట్టాభిషేకం నాటకం





**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:**దసరాశరన్నవరాత్రి ఉత్సవాలు సందర్భంగా స్థానిక గవరపాలెం శతకం పట్టు కనకదుర్గమ్మ నవరాత్రి మహెూత్సవాల లో భాగంగా గవరపాలెం గౌరీ సేవా సంఘం కర్రి రమేష్ కళ్యాణ వేదిక పై ఉభయ తెలుగు రాష్ట్రాల నాటక ఉత్సవాలు సోమవారం సాయంత్రం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఈ కార్యక్రమానికి. ముఖ్య అతిథిగా వర్తక సంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ (పెదబాబు) విచ్చేసి జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. అనంతరం ఖమ్మం జిల్లా మధిర సుమిత్ర యూత్ అసోసియేషన్ ప్రదర్శించిన పాదుకా పట్టాభిషేకం పద్య నాటకం ప్రదర్శించబడింది. పిఠాపురం వాస్తవ్యులు పానుగంటి లక్ష్మీనరసింహా రావు పంతులు రచించిన ఈ నాటకం కథా సారాంశం శ్రీరామ పట్టాభిషేకం వార్త విన్న కైకేయి మంధర దుర్బోధతో శ్రీరామ చంద్రుని అడవికి పంపించి భరతునికి ఆ పట్టాభిషేకం చేయాలని దశరథుడిని కోరుతుంది. ఇచ్చిన మాట నిలబెట్టుకోమని వాదిస్తుంది. అడవికి వెళ్లమని రాముడికి చెప్పలేక ఇచ్చిన మాట తప్ప లేక మూర్ఛ పోతాడు దశరథుడు. తండ్రి మనసు తెలుసుకున్న శ్రీరామ చంద్రుడు సీతా లక్ష్మణులతో వనవాసానికి వెళతాడు. మేనమామల ఇంటి నుంచి వచ్చిన భరతుడు తండ్రి మరణ వార్త కంటే అన్న వనవాసానికి వెళ్లడం ఎక్కువగా బాధపడి అన్నని తీసుకొస్తానని, అడవికి బయలుదేరుతాడు. నా వనవాసం, నీపట్టాభిషేకం తండ్రి ఆనతి అని భరతుడికి నచ్చచెప్తాడు శ్రీరాముడు. నీ గుర్తుగా ఈ పాదుకలను స్పృశించి ఇస్తే నీబదులునీ పాదుకలు రాజ్యం చేస్తాయనితన భరతుడు ఆ పాదుకులకు పట్టాభిషేకం చేయటంతో నాటకం ముగుస్తుంది. స్థానిక గవరపాలెం గౌరీ సేవా సంఘం కర్రి రమేష్ కళా నిలయంలో ప్రదర్శించబడిన సుమిత్ర యూత్ అసోసియేషన్ ఖమ్మం జిల్లా మధిర కళాకారులు ప్రదర్శించిన ఈ నాటకం ప్రేక్షకులలో అధ్యంతం విశేషంగా ఆకట్టుకుంది. కళాకారులు ఆలపించిన పద్యాలు శ్రవణానందాన్ని కలిగించాయి, కళాకారులు నటనతో నటన ప్రేక్షకులను అలరించారు. డాక్టర్ నిభానుపూడి సుబ్బరాజు దర్శకత్వం వహించి దశరథుడు పాత్రధరించారు.

శ్రీరాముడుగా చిలువేరు శాంతయ్య, దశరథుడుగా డాక్టర్ నిభాను పూడి సుబ్బరాజు, లక్ష్మణుడిగా కిషోర్, భరతుడుగా రమణ, సుమంతుడుగా సాంబశివ, వశిష్టుడుగా కోటి, కైకగా అమృత వర్షిణి, సీతగా సురభి పూజిత నటించగా హార్మోనియం ఉయ్యూరు నాగేశ్వరరావు సహకారం అందించారు. ఈ కార్యక్రమంలో నాటకోత్సవాలకు ఆర్థిక సహకారం అందించిన ప్రముఖ వర్తకులు కర్రీ సన్యాసి నాయుడు, కనకదుర్గమ్మ ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఆలయ శాశ్వత చైర్మన్ కాండ్రేగుల నాయుడు, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమరిశెట్టి వరాహ నూకరాజు, నాటక పర్యవేక్షకుడు మాజీ కౌన్సిలర్ కేఎం నాయుడు, రంగస్థలం కళాకారుడు దేవాదుల శివాజీ, కొణతాల మురళి కృష్ణ, మళ్ల సూరిబాబు, విల్లూరి సత్యనారాయణ, బుద్ధ శివాజీ, బోడ్డేర రామ సత్యనారాయణ, శరగడం జగదీష్, సోదర సంక్షేమ సమితి సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# ఫిర్యాదు దారులకు న్యాయం చేసేందుకు చట్టపరిధిలో చర్యలు.

విజయనగరం జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్.



**విజయనగరం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:**ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించి, వాటిని పరిష్కరించేందుకు ప్రజా సమస్యల పరిష్కార వేదిక (పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ సిస్టం) కార్యక్రమాన్ని జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్, సోమవారం నాడు విజయనగరం జిల్లా పోలీసు కార్యాలయంలో నిర్వహించారు.

ప్రజల నుండి ఫిర్యాదులను స్వీకరించిన జిల్లా ఎస్పీ వారి సమస్యలను శ్రద్ధగా విని, సంబంధిత పోలీసు అధికారులతో కాన్ఫరెన్సులో మాట్లాడి, ఫిర్యాదుదారుల సమస్యలను సంబంధిత అధికారులకు వివరించారు. ఫిర్యాదుదారుల సమస్యల పట్ల సానుకూలంగా స్పందించాలని, చట్ట పరిధిలో ఫిర్యాదుల పరిష్కారానికి చర్యలు చేపట్టి, ఫిర్యాదు దారులకు న్యాయం చేయాలని అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.

పబ్లిక్ గ్రీవియన్స్ రిడ్రెసల్ కార్యక్రమంలో భాగంగా జిల్లా ఎస్పీ 31 ఫిర్యాదులను స్వీకరించారు. ఆయా ఫిర్యాదుల్లో భూ తగాదాలకు సంబంధించినవి 8, కుటుంబ కలహాలకు సంబంధించినవి 4, మోసాలకు పాల్పడినట్లు 5, నగదు వ్యవహారాలకు సంబంధించి 1, ఇతర అంశాలకు సంబంధించినవి 13 ఫిర్యాదులు ఉన్నాయన్నారు. సంబంధిత అధికారులు ఫిర్యాదు అంశాలను పరిశీలించాలని, వాటి పూర్వాపరాలను విచారణ చేసి, ఫిర్యాదు అంశాల్లో వాస్తవాలను గుర్తించి, చట్ట పరిధిలో చర్యలు చేపట్టాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఆదేశించారు. ప్రజా సమస్యల పరిష్కార వేదిక ద్వారా స్వీకరించిన ఫిర్యాదుల పై తక్షణమే స్పందించాలని, 7 దినాల్లో ఫిర్యాదుదారుల సమస్యలను పరిష్కరించేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. ఫిర్యాదుల పై తీసుకున్న చర్యల వివరాలను నివేదిక రూపంలో జిల్లా పోలీసు కార్యాలయానికి పంపాలని సంబంధిత పోలీసు అధికారులను జిల్లా ఎస్పీ ఎ.ఆర్.దామోదర్ ఆదేశించారు.

ఈ కార్యక్రమంలో అదనపు ఎస్పీ పి.సౌమ్యలత, ఎస్బీ సిఐ ఎ.వి.లీలారావు, డిసిఆర్బి సిఐ బి.సుధాకర్, ఎస్ఐ ప్రభావతి, సిబ్బంది పాల్గొన్నారు.

# అర్జీదారుల సమస్యల పై అధికారులు నిర్లక్ష్యం వహించరాదు కలెక్టర్

- క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలు పరిష్కరించాలి.
- అర్జీల సమాచారం కోసం అర్జీదారులు 1100 కాల్ చేసి తెలుసుకోవాలి.





**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22**: ప్రజా పిర్యాదుల పరిష్కార వ్యవస్థ (పి.జి.అర్.ఎస్.) లో వచ్చిన అర్జీలను అధికారులు వ్యక్తిగతంగా క్షేత్ర స్థాయిలో పర్యటించి అర్జీలను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ విజయ క్రిష్ణన్ అధికారులను ఆదేశించారు. సోమవారం కలెక్టరేట్ సమావేశ మందిరంలో నిర్వహించిన పి.జి.అర్.ఎస్. కార్యక్రమంలో కలెక్టర్, జాయింట్ కలెక్టర్ ఎం. జాహ్నవి, డిఆర్ఓ వై.సత్యనారాయణ రావు, ప్రత్యేక ఉప కలెక్టర్ (ఏ పీ ఐ ఐ సి) అనిత లు ప్రజల నుండి అర్జీలు స్వీకరించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ ప్రజల నుండి తీసుకున్న అర్జీల గురించి వెంటనే సంబంధిత అదికారులను వివరాలు అడిగి తెలుసుకొని, వాటి పరిష్కారానికి సత్వరమె చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించారు. అర్జీదారుల సమస్యల పై నిర్లక్ష్యం వహించరాదని అధికారులకు సూచించారు. అనంతరం పరిష్కారం కాని అర్జీల పై సమీక్ష నిర్వహిస్తూ ప్రజల నుండి వచ్చిన అర్జీలను నిర్ణీత సమయంలో పరిష్కరించాలని ఆమె తెలిపారు. ప్రజలు అందజేసిన ధరఖాస్తుల పరిష్కారానికి అర్జీదారులతో నేరుగా మాట్లాడాలన్నారు. పరిష్కరించిన వినతులను ధరఖాస్తుదారునికి తెలియజేయాలని, పరిష్కారం కాని అర్జీల గూర్చి వారికి అందుకుగల కారణాలు వివరంగా, తెలియజేయడం ద్వారా అర్జీలు రీ ఓపెన్ కాకుండా నివారించవచ్చని తెలిపారు. పి జి ఆర్ ఎస్ అర్జీలు జిల్లా అధికారి లాగిన్ లో ఉంటే జిల్లా అధికారి మండల అధికారి లాగిన్ లో ఉంటే మండల అధికారి నేరుగా క్షేత్ర స్థాయి పర్యటనకు వెళ్లి, ప్రజల సమస్యలను క్షేత్ర స్థాయి లోనే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రతి శాఖ అధికారి వారి శాఖకు సంబంధించిన అర్జీల పరిష్కార పరిస్థితిని ప్రతిరోజు పర్యవేక్షణ చేసి నిర్ణిత సమయంలో చర్యలు తీసుకోవాలన్నారు, సమర్పించిన అర్జీల సమాచారం కోసం అర్జీదారులు తమ అర్జీల సమాచారం కోసం 1100 కాల్ చేసి తెలుసుకోవచ్చని కలెక్టర్ అర్జీదారులకు సూచించారు. ఈ రోజు జరిగిన పి.జి.అర్.ఎస్.లో 241 అర్జీలు స్వీకరించడం జరిగిందని కలెక్టర్ పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో వివిధ శాఖల జిల్లా స్థాయి అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

## ముఖ్యమంత్రి కి స్వాగతం పలికిన స్వచ్ఛంద్రా కార్పొరేషన్ డైరెక్టర్ నాగలక్ష్మి చౌదరి



**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:**విశాఖ పర్యటన నిమిత్తం కోస్టల్ బ్యాటరీ హెలిపాడ్ వద్దకు చేరుకున్న ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కి స్వాగతం పలికిన జనసేన వీర మహిళా ప్రాంతీయ సమన్వయకర్త, స్వచ్ఛంద్రా కార్పొరేషన్ డైరెక్టర్ మైలపిల్లి నాగలక్ష్మి చౌదరి స్వాగతం పలికారు.

## త్వరితగతిన గూగుల్ డేటా సెంటర్ భూ సేకరణ.

రైతులకు అండగా ప్రభుత్వం, భీమిలి ఎమ్మెల్యే గంటాతో సీఎం చంద్రబాబు.



**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22**: గూగుల్ డేటా సెంటర్ కోసం తర్లువాడలో భూము లిచ్చిన రైతులకు న్యాయం చేస్తామని ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు అన్నారు. సోమవారం నగరానికి వచ్చిన ఆయనకు భీమిలి ఎమ్మెల్యే గంటా శ్రీనివాసరావు, జిల్లా కలెక్టర్ హరేందిర ప్రసాద్ తో కలిసి కోస్టల్ బ్యాటరీ హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. ప్రతిష్టాత్మకమైన డేటా సెంటర్ కోసం రైతులు భూములిచ్చి ప్రభుత్వానికి అన్ని విధాలుగా సహకరిస్తున్నారని గంటా చెప్పారు. అదనపు పరిహారం గురించి కలెక్టర్ అధ్యక్షతన జరిగిన సమావేశంలో రైతులు చేసిన విజ్ఞప్తిని సీఎం దగ్గర ప్రస్తావించారు. రివిజన్ లో చుట్టుపక్కల అన్ని గ్రామాల్లో ప్రభుత్వ మార్కెట్ రేటు పెంచినప్పటికీ, తర్లువాడ గ్రామంలో మార్కెట్ రేటు పెంపును వర్తింప జేయలేదని, ముఖ్యమంత్రి దృష్టికి తీసుకు వెళ్లారు. దీని పై చంద్రబాబు స్పందిస్తూ రైతుల విజ్ఞప్తిని పరిశీలించి పరిహారం పెంపు పై ఆమోదయోగ్యమైన నిర్ణయం సుకుంటామన్నారు. అలాగే రైతుల కుటుంబాలకు ఉద్యోగావకాశాలు కల్పించడానికి, జీవనోపాధి కోసం వారికి షాపింగ్ కాంప్లెక్స్ నిర్మించి షాపులు ఇవ్వడానికి, సుముఖత వ్యక్తం చేశారు. 2014- 29 లో భూ సేకరణ పరిహారం చెల్లింపులో రాష్ట్ర ప్రభుత్వానికి మంచి పేరు తెచ్చిన గంభీరం ఐ.ఐ.ఎం. మాదిరి సెటిల్మెంట్ కావాలని తర్లువాడ రైతులు కోరుకుంటున్నారని వెల్లడించారు. గూగుల్ డేటా సెంటర్ కోసం త్వరితగతిన భూసేకరణ ప్రక్రియ పూర్తి చేయాలని ఈ సందర్భంగ్స ముఖ్యమంత్రి చంద్రబాబు తెలియజేశారు.

## కూటమి ప్రభుత్వంలో జిల్లాకు అన్యాయం జరగనివ్వం.

- ఆర్డీటీ సేవలు యధావిధిగా కొనసాగుతాయి..ఎమ్మెల్యే దగ్గుపాటి.
- మంత్రి లోకేష్ చొరవ పై ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపిన ఎమ్మెల్యే దగ్గుపాటి.
- ఆర్డీటీ విషయంలో ఎలాంటి ఆందోళన వద్దన్న ఎమ్మెల్యే




**అనంతపురం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:**

కూటమి ప్రభుత్వంలో అనంతపురం జిల్లాకు ఎట్టి పరిస్థితుల్లోనూ అన్యాయం జరగదని అనంతపురం శాసనసభ్యులు దగ్గుపాటి ప్రసాద్ స్పష్టం చేశారు. ఆర్డీటీకి ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ విషయంలో ఆందోళన నెలకొన్న నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ ప్రత్యేకంగా చొరవ తీసుకుంటున్నట్టు తెలిపారు. ఆర్డీటీ సంస్థ ఉమ్మడి అనంతపురం జిల్లాతో పాటు తెలుగు రాష్ట్రాల్లో అందిస్తున్న సేవలు అందరికీ తెలిసిందేనన్నారు. కొన్ని లక్షల కుటుంబాలు ఈ సంస్థ పై ఆధారపడ్డాయన్నారు. ఈ సంస్థకు ఎఫ్.సి.ఆర్.ఏ రెన్యూవల్ చేయకపోవడం వలన విదేశాల నుంచి వచ్చే విరాళాలు ఆగిపోతున్న విషయం పై అంతటా ఆందోళన ఉందన్నారు. దీని పై తాము ఇప్పటికే మన రాష్ట్ర ఎంపీల ద్వారా ఉమ్మడి జిల్లా ఎమ్మెల్యేలు హెూం మంత్రి అమిత్ షాను కలిసి ఆర్డీటీ విషయాన్ని వివరించామన్నారు. ఆయన కూడా సానుకూలంగా స్పందించారన్నారు. అయితే తాజాగా దీని పై ప్రజల్లో ఆందోళన పెరిగిపోతున్న నేపథ్యంలో మంత్రి నారా లోకేష్ స్వయంగా కేంద్రంతో మాట్లాడుతున్నారని ఎమ్మెల్యే దగ్గుపాటి ప్రసాద్ తెలిపారు. ఆర్డీటీ సంస్థ నిర్వాహకులు మాంఛో ఫెర్రర్, విద్య, ఐటీ శాఖల మంత్రి నారా లోకేష్‌తో సమావేశమయ్యారన్నారు. ఈ సందర్భంలో మంత్రి లోకేష్ స్పష్టమైన హామీ ఇచ్చారన్నారు. ఆర్డీటీ సంస్థకు తాత్కాలిక పరిష్కారం కంటే శాశ్వత పరిష్కారం చూపే విధంగా కేంద్రంతో మాట్లాడుతున్నారన్నారు. ఈ విషయంలో మంత్రి నారా లోకేష్ తీసుకుంటున్న చొరకు అనంతపురం నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేకంగా కృతజ్ఞతలు తెలిపారు. త్వరలోనే ఆర్డీటీ విషయంలో ?ఒక మంచి వార్త వింటారన్నారు. కూటమి ప్రభుత్వంలో ఆర్టీటీ సంస్థకు గాని, జిల్లా ప్రజలకు గాని ఇబ్బందికర పరిస్థితులు ఎప్పుడూ ఉండబోవని ఎమ్మెల్యే దగ్గుపాటి తెలిపారు. ప్రజలు కూడా ఆందోళన చెందాల్సిన అవసరం లేదన్నారు.

# సరళీకృత జిఎస్టీ మధ్యతరగతికి దసరా కానుక కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్.

- స్వదేశీ వస్తువులు వాడితే స్థానిక మార్కెట్ బలపడుతుంది మాధవ్
- దసరాకి ప్రధాని గొప్ప కానుక ఇచ్చారు అనకాపల్లి ఎం.పీ డాక్టర్ సి.ఎం రమేష్.



**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:**సోమవారం విశాఖ మహానగరంలో బీజేపీ జిల్లా అధ్యక్షుడు పరసురామ రాజు నేతృత్వంలో నిర్వహించిన జిఎస్టీ అవగాహన ర్యాలీకి ముఖ్య అతిథిలుగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ రాణా, రాష్ట్ర అధ్యక్షుడు పివిఎన్ మాధవ్, రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్ అనకాపల్లి పార్లిమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ హాజరయ్యారు. అక్కయ్యపాలెం ఎరుకుమాంబ గుడిలో నాయకులు దర్శనం అనంతరం అక్కడ ఉన్న ప్రతి షాప్ యజమానిని కలుసుకుని జిఎస్టీ వల్ల వచ్చిన మార్పులు అడిగి తెలుసు కొని, కొత్త గా వచ్చిన మార్పులు గురించి వివరించి పుష్పము అందజేసి షాపులకు వచ్చిన వినియోగదారులతో ముచ్చటించారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి జితేంద్ర సింగ్ రాణా మాట్లాడుతూ దసరా, దీపావళి సందర్భంలో ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ గొప్ప బహుమతిగా సరళీకృత జిఎస్టీని అందజేశారని పేర్కొన్నారు. బీజేపీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ స్వదేశీ వస్తువుల వినియోగాన్ని ప్రోత్సహించాలని పిలుపునిచ్చారు. స్థానిక మార్కెట్లు బలపడాలంటే ప్రజలు స్వదేశీ ఉత్పత్తులనే ప్రాధాన్యత ఇవ్వాలని సూచించారు. అనకాపల్లి ఎంపీ సిఎం రమేష్ మాట్లాడుతూ జీవన బీమా, ఆరోగ్య బీమా, ఔషధాలు, వైద్య పరికరాలు, పాఠశాల పుస్తకాలు, వ్యవసాయ పరికరాలు, సిమెంట్ తదితరాల పై పన్నులు తగ్గించబడటం ప్రజలకు పెద్ద ఊరట కలిగించిందని, ఈ జిఎస్టీ సంస్కరణలు ప్రజలకు భారీ ఉపశమనం కలిగించాయి అని, దసరాకి మన ప్రియమైన ప్రధాని దేశ ప్రజలకు గొప్ప కానుక ఇచ్చారు అన్నారు. కార్యక్రమంలో రాష్ట్ర కార్యదర్శులు కేతినేని సురేంద్రమోహన్, సుజాతరాజు, పార్వతీపురం జిల్లా ఇంచార్జ్ శ్రీ ప్రకాష్ రెడ్డి, జిల్లా ప్రధాన కార్యదర్శులు దానేష్, రమేష్, నూకరాజు, జిల్లా సెక్రటరీ మహేష్, జిల్లా మీడియా ఇంచార్జ్ కోటేశ్వర రావు తదితర బీజేపీ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

# వ్యవసాయ రంగంలో, నేల స్వభావం తెలుసు కోవడం మెలకువలు



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:**
సోమవారం గీతం యూనివర్సిటీ, ఐఐటి గౌహతి సమక్షంలో కృత్రిమ మేధస్సు, వాటి ఉపయోగాలు, వ్యవసాయ రంగంలో, నేల స్వభావం తెలుసు కోవడం మెలకువలు అంశం పైన ఐదు రోజుల ట్రైనింగ్ ప్రోగ్రాం ప్రారంభించబడింది. అనకాపల్లి చెరుకు పరిశోస్థానం, వ్యవసాయ పరిశోధన స్థానం శాస్త్రవేత్త ముఖ్య అతిథిగా పాల్గొనడం జరిగింది. అందులో భాగంగా గీతం విశ్వవిద్యాలయం యొక్క ప్రో ఛాన్స్ లర్ డాక్టర్ గౌతమ్ రావు అధ్యక్షత వహించగా, డైరెక్టర్ డాక్టర్ రాజేంద్ర కార్యక్రమాన్ని నిర్వహించారు. అలాగే ప్రొఫెసర్ రాజేష్, సిఎస్సార్ నుంచి ప్రొఫెసర్ రితేష్ కుమార్, ఐఐటి గౌహతి నుంచి డాక్టర్ మురము, ప్రత్యేకమైన ఆహ్వానితులుగాను, ఎక్స్పర్ట్ గా డాక్టర్ ఎం రవిబాబు సీనియర్ శాస్త్రవేత్త ప్రాంతీయ వ్యవసాయ పరిశోధన స్థానం ఆచార్య ఎంజి రంగా అగ్రికల్చర్ యూనివర్సిటీ అనకాపల్లి, ఈ కార్యక్రమం లో ప్రత్యేకమైనటువంటి అనుభవాన్ని విద్యార్థులకు అందించారు. ఈ కార్యక్రమంలో స్వచ్ఛంద మైనటువంటి వాలంటీర్లు, విద్యార్థిని, విద్యార్థులు, ఉద్యోగస్తులు ఈ కృత్రిమ మేధస్సు యొక్క ఉపయోగాల పై అవగాహన కల్పించారు. పార్టిసిపేట్ చేసి ఈ లెక్చర్ని ఎంతో అభినందించారు. అలాగే ప్రొఫెసర్ రాజేష్, బి జ్యోతి కార్యక్రమాన్ని ముగించారు. ఈ సందర్భంగా రవిబాబు ని సన్మానించారు.

## కన్యకా పరమేశ్వరి దేవస్థానంలో శరన్నవరాత్రి ఉత్సవాలు




**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** పట్టణంలో ప్రసిద్ధి చెందిన కన్యకా పరమేశ్వరి దేవస్థానం ఆధ్వర్యంలో వాసవి కన్యకపరమేశ్వరి శరన్నవరాత్రి మహోత్సవం సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. మొదటి రోజు అమ్మవారు గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు, ఉదయం బేడసేవ, శ్రీ చక్ర అభిషేకాలు, నక్షత్ర హారతి, గోపూజ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు బిళ్ళపాటి కృష్ణ కుమార్, కార్యదర్శి కొరుపోలు జగదీశ్వరరావు, కోశాధికారి శ్రీధరాల సోమరాజు, ఉత్సవ కమిటీ చైర్మన్ వుప్పల శ్రీనివాసరావు, ఆలయ కమిటీ సభ్యులు భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# ఫార్మా సిటీలో అక్రమ మట్టి వ్యాపారం










## ప్రభుత్వ ఆదాయానికి గండి

**పరవాడ, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** పరవాడ ఫార్మా సిటీలో అక్రమ మట్టి వ్యాపారం జోరుగా సాగుతుంది. మందుల కంపెనీలలో సాగుతున్న మట్టి వ్యాపారం హెచ్ ఆర్ లకు సిరులు కురిపిస్తుండగా, ప్రభుత్వ ఆదాయానికి భారీగా గండి పడుతుంది. ఫార్మాసిటీ డెవలపర్ రామ్ కి పలు ఫార్మా కంపెనీలకు ఎకరాలలో ప్లాట్లు కేటాయించింది. మందుల కంపెనీలు భారీగా లాభాల సిరులు పండిస్తుండడంతో విస్తరణ చేపడుతున్నారు. పరిశ్రమల విస్తరణలో కంపెనీల హెచ్ఆర్ ల చేతి వాటం ఎక్కువ అవడం తో అటు పరిశ్రమల యాజమాన్యానికి, ఇటు ప్రభుత్వానికి భారీగానే వాతలు పడుతున్నాయి. ఫైల్ ఫౌండేషన్, ఫ్యాబ్రికేషన్ వర్కులు బినామీలతో చేపడుతూ యాజమాన్యాల కనులు గప్పి కాసులు వెనకేస్తున్నారు. పరిశ్రమల విస్తరణలో మట్టిని కూడా మనీగా మార్చేస్తున్న హెచ్ ఆర్ మేనేజర్లు ఎందరో ఇక్కడ ఉన్నారు. పునాదుల్లో వేలాది క్యూబిక్ మీటర్ల గ్రావెల్ బయట పడుతుంది. ఈ గ్రావెల్ ను వేరేచోటకు తరలించాలని యాజమాన్యాలతో నమ్మబలికి అక్రమ గ్రావెల్ తరలింపు దందా కి గ్రావెల్ మాఫియాతో హెచ్ఆర్ లు బంధం ఏర్పరచుకుంటున్నారు. ఒక్కో లారీ రూ. 3 వేల నుంచి రూ.6 వేల రూపాయలు పలుకుతుంది. ఫార్మా పరిశ్రమల్లో బయట పడుతున్న మట్టిని లోతట్టు ప్రాంతాల ప్లాట్లు లెవెలింగ్ కి వినియోగిస్తూ కోట్లు కొట్టేస్తున్నారు. అయితే అక్రమ మినరల్ ట్రాన్స్పోర్టు్కు అడ్డు కోవలసిన మైనింగ్ డిపార్ట్మెంట్ పట్టించు కోవడం లేదు. విశాఖ జిల్లాలో మైనింగ్ తవ్వకాలను ప్రభుత్వం ప్రైవేటీకరణ చేసింది. దీంతో మైనింగ్ అధికారులు చేతులు ముడుచుకొని, మోద్దు నిద్ర నటిస్తూ కూర్చుంటున్నారు. ఇది కాస్త మందుల కంపెనీలలో మట్టి ఆదాయానికి వేదిక అవుతుంది. మందుల కంపెనీలలో హెచ్ఆర్ మేనేజర్ల ముసుగులో నిర్వహించే మట్టి మాఫియా దందా ప్రభుత్వ ప్రైవేట్ ఆదాయాలకు భారీగా గండి కొడుతుంది. తక్షణమే మైనింగ్ శాఖ అధికారులు పరవాడ ఫార్మసిటీలో అక్రమ మినరల్ రవాణా పై చర్యలు చేపట్టాలని పలువురు కోరుతున్నారు. గతంలో మైనింగ్ శాఖకు బకాయి ఉన్న డిఫాల్టర్లు సైతం కొండలను కొల్లగొడుతూ, పచ్చదనానికి చిచ్చు పెడుతూ మందుల కంపెనీల పేరుతో మట్టి మాఫియాగా మారి హెచ్ ఆర్ మేనేజర్లతో చేతులు కలిపి మట్టి వ్యాపారానికి తెర లేపుతున్నారు. పరవాడ ఫార్మాసిటీలో మట్టి మాఫియాకు చెక్ పెట్టాలని పలువురు కోరుతున్నారు.

# శతకం పట్టు కనకదుర్గ ఆలయంలో దేవీ నవరాత్రులు ప్రారంభం



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** ప్రసిద్ధి చెందిన అనకాపల్లి గవరపాలెం శతకం పట్టులో కొలువైన కనకదుర్గ అమ్మవారి ఆలయ ఆధ్వర్యంలో సోమవారం దేవీ నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. తెల్లవారు జాము నుండి అనేకమంది భక్తులు అమ్మవారి మాల ధరించారు. మొదటి రోజు అమ్మవారికి స్వర్ణ కవచ దుర్గాదేవిగా అలంకరణను ఉదయగిరి చంద్రశేఖర్, ఆలయ ప్రధాన అర్చకులు భోగా పురుపు వెంకటరమణ (బాబు) ఆధ్వర్యంలో చేసినవారు. అమ్మవారికి నిత్య పూజ్యులు, అభిషేకాలు నిర్వహించారు. ఏపీ అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాస్ట్రక్చర్ డెవలప్మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పీలా గోవింద సత్యనారాయణ ఆర్థిక సహకారంతో మాల ధారణ చేసిన భవానీ భక్తులకు నవరాత్రి పది రోజులు అన్న సమారాధన ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ శాశ్వత చైర్మన్, ఆలయ నిర్వాహకులు కాంద్రేగుల నాయుడు, ఆలయ వ్యవస్థాపకులు పివి రమణ, ఉత్సవ కమిటీ చైర్మన్ భీమర శెట్టి వరాహ నూకరాజు, ఉత్సవ కమిటీ సభ్యులు, ఆలయ నిర్మాణ కమిటీ సభ్యులు, గౌరీ పరమేశ్వరి కమిటీ, గౌరీ పరమేశ్వరి ప్రజా టెంట్ హౌస్, మరిడమాంబ ఉత్సవ కమిటీ, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

# నూకాంబిక ఆలయంలో దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** ఉత్తరాంధ్ర ఇలవేల్పు అనకాపల్లి గవరపాలెంలో వెలిసిన నూకాంబిక అమ్మవారి దసరా శరన్నవరాత్రి మహోత్సవాలు సోమవారం ఘనంగా ప్రారంభమయ్యాయి. ఆలయ మండపంలో గణపతి పూజ పుణ్యా వచనం దీక్ష సంకల్పం కలశ స్థాపన, అగ్ని ప్రతిష్ట, హోమాలు అమ్మవారు కుంకుమ పూజలు ప్రారంభించారు. దసరా శరన్నవరాత్రి ఉత్సవాలను జిల్లా కలెక్టర్ విజయ కృష్ణ ప్రారంభించారు. ముందుగా ఆలయానికి వచ్చిన కలెక్టర్ విజయ కృష్ణ కి ఆలయ సహాయ కమిషనర్ సుధారాణి, ఉత్సవ కమిటీ మాజీ చైర్మన్ పీలా నాగశ్రీలు (గొల్ల బాబు) ఆలయ మర్యాదలతో స్వాగతం పలికి, అమ్మవారికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. నవరాత్రులు మొదటి రోజు ఉచిత భోజనం విరాళ దాత దాడి ఆది శివ నూకరాజు, కాంద్రేగుల యోగ వినోద్ కుమార్ అన్న సమారాదాన్ని ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు భక్తులు పాల్గొన్నారు

# స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం

**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** తుమ్మపాల ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పరిధిలో వైద్య అదికారిణి డాక్టర్ ఎన్ వాణి జగదీశ్వరి, డాక్టర్ సుధాకర్ రావు ఆధ్వర్యం లో స్వస్థ నారి సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా మహిళలు, పిల్లల ఆరోగ్యం ప్రధాన ధ్యేయంగా మహిళలందరూ ఆరోగ్యంగా ఉండేలా అన్ని రకాల రక్త పరీక్షలు, కాన్సర్ స్క్రీనింగ్లు జరిగేలా, మందులు, అవగాహన కార్యక్రమంను ఏర్పాటు చేసారు. అవగాహన కొరకు తగిన చార్టులు, పోస్టర్స్, బేనర్స్ ని ఏర్పాటు చేయుట జరిగింది. ఈ కార్యక్రమంలో భాగంగా డాక్టర్ లు మహిళలకు, పిల్లలు ఆరోగ్యం గురించి, వారు తీసుకోవలసిన ఆహారం గురించి, ఎన్, సిడిలో భాగంగా బి.పి, షుగర్ మహిళలకు అత్యవసరం అయిన కాన్సర్ స్క్రీనింగ్ లో భాగంగా సర్వైకల్, రొమ్ము, గర్భాశయ సంబంధిత స్క్రీనింగ్ గురించి అవశ్యకత గురించి తెలియజేయుట జరిగింది. ఈ కార్యక్రమం నకు ప్రోగ్రాం ఆఫీసర్ డి . శారద, డివై .హెచ్ఈఓ బి . మంగమ్మ, ఎంపిహెచ్ఎస్ కు మరియమ్మ, చంద్రశేఖర్, ఎంఎల్హెచ్పిఎస్, ఏఎన్ఎం లు, ఆశ లు, గ్రామ ప్రజలు, గ్రామ నాయకులు పాల్గొన్నారు.



# గంజాయి అక్రమ రవాణా అరికట్టడంలో భాగంగా డ్రోన్ నిఘా

## చెక్‌పోస్ట్ సిబ్బందికి అప్రమత్తం సూచనలు చేసిన జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా

**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** జిల్లా ఎస్పీ తుహిన్ సిన్హా ఆదేశాల మేరకు గంజాయి అక్రమ రవాణా నిరోధానికి అనకాపల్లి జిల్లా పోలీసులు ప్రత్యేక చర్యలు చేపట్టారు. ఈ క్రమంలో, అనకాపల్లి సబ్ డివిజన్ డీఎస్పీ ఎం.శ్రావణి తాటిపర్తి పోలీస్ చెక్‌పోస్ట్‌ను సందర్శించి సిబ్బందిని అప్రమత్తం చేశారు. అదే విధంగా గొలుగొండ పోలీస్ స్టేషన్ ఎస్సై ఎం.రామరావు భీమవరం చెక్‌పోస్ట్‌లో గంజాయి రవాణా నిరోధక చర్యలను పర్యవేక్షించారు. ఈ సందర్భంగా చెక్‌పోస్ట్ సిబ్బందికి ప్రతి వాహనం పై సమగ్ర తనిఖీలు నిర్వహించాలని, అనుమానాస్పద కదలికల పై నిశితంగా నిఘా పెట్టాలని సూచించారు. అదనంగా, అక్రమ రవాణా మార్గాలను గుర్తించేందుకు డ్రోన్ సర్వైలెన్స్‌ను వినియోగించాలని జిల్లా ఎస్పీ ప్రత్యేక ఆదేశాలు జారీ చేశారు. జిల్లా పోలీసులు చట్టవ్యతిరేక కార్యకలాపాలను కఠినంగా అరికట్టి, ప్రజల భద్రతను కాపాడడమే తమ ప్రధాన ధ్యేయమని తెలిపారు.








# దేవి నవరాత్రుల ఉత్సవాల్లో బండారు

**పరవాడ, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** దేవి నవరాత్రుల ఉత్సవాల్లో భాగంగా పరవాడ మండలం వెన్నెలపాలెం గ్రామంలో స్థానిక రామాలయం వద్ద టిడిపి సీనియర్ నేత, మాజీ మంత్రి, మాడుగుల ఎమ్మెల్యే బండారు సత్యనారాయణ మూర్తి ఆధ్వర్యంలో స్థానిక రామాలయం వద్ద సోమవారం దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమాన్ని వైభవంగా నిర్వహించారు. టిడిపి యువ నేత, రాష్ట్ర కార్యదర్శి బండారు అప్పలనాయుడు దుర్గాదేవి విగ్రహ ప్రతిష్ట కార్యక్రమంలో పాల్గొని, అమ్మవారిని దర్శించుకొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్రమంలో అధిక సంఖ్యలో మహిళలు, గ్రామస్తులు అమ్మవారి విగ్రహ ప్రతిష్టలో పాల్గొని ప్రత్యేక కుంకుమ పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో మాజీ ఉపసర్పంచ్ వెన్నెల ఏకుల అప్పారావు, మాజీ ఎంపీటీసీ పయిల రతాల సన్యాసిరావు, లోకిరెడ్డి అభి నాయుడు, పయిల ప్రసాద్, భోజంకి నాయుడు, గొంప మారునాయుడు, బండారు వీరునాయుడు, వాసిరెడ్డి ఈశ్వర్రావు, పయిల వరలక్ష్మి, ఉప సర్పంచ్ వెన్నెల సన్యాసిరావు, పయిల అప్పలనాయుడు( నవత), తదితర నాయకులు, గ్రామ పెద్దలు, యూత్ సభ్యులు, మహిళలు, భవానీలు పాల్గొన్నారు.



# కామాక్షి దేవి ఆలయంలో దేవినవరాత్రులు ప్రారంభం



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** నిదానదొడ్డి లో వేంచేసియున్న కామాక్షి దేవి ఆలయంలో దసరా నవరాత్రి మహోత్సవాలు ఘనంగ ప్రారంభమయ్యాయి. మొదటిరోజు అమ్మవారి ఉత్సవ విగ్రహాన్ని ప్రత్యేక పూజలు నిర్వహించి, రాష్ట్ర తెలుగుదేశం పార్టీ కార్యాల నిర్వహణ కార్యదర్శి దాడి రత్నాకర్ అమ్మవారి ప్రత్యేక పూజలు నిర్వహించి, ఊరేగింపులు ప్రారంభించారు. పట్టణ పురవీధుల్లో ఊరేగింపు జరిగింది. ప్రత్యేక పూజలు చేసి అమ్మవారి ఊరేగింపులు ప్రారంభించారు. వేల్పుల వీధి విశ్వబ్రాహ్మణ సంఘం ఆధ్వర్యంలో ఊరేగింపులో పాల్గొన్న భక్తులకు అన్న సమారాధన నిర్వహించారు, అనంతరం ఉత్సవ కమిటీ సభ్యులు ఆయనను ఘనంగా సత్కరించారు. ఈ కార్యక్రమంలో పట్టణ సంఘం అధ్యక్షులు పొన్నాడ వెంకట సత్యనరసింహ ఆచారి (పెదబాబు), ప్రధాన కార్యదర్శి యండపల్లి మోహన్ బ్రహ్మజీ, కోశాధికారి కిల్లాడ శ్రీనివాసరావు, పట్టణ స్వర్ణకారుల సంఘం అధ్యక్షులు వెదురుపాటి సుందరయ్య (బాబి), పట్టణ కార్పెంటర్ సంఘం అధ్యక్షుడు కోరుకొండ వెంకటరావు, విశ్వబ్రాహ్మణ సంఘ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# కర్రీ రమేష్ కళావేదికను ప్రారంభించిన కొణతాల లక్ష్మీనారాయణ

**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** గౌరీ పంచాయతన దేవస్థానం నందు గౌరీ పరమేశ్వరుల సోమవారం గౌరీ సేవా సంఘం లో నూతన గా నిర్మించిన కర్రీ రమేష్ కళావేదికను వర్తకసంఘం కార్యదర్శి కొణతాల లక్ష్మీనారాయణ (పెద్దబాబు) ప్రారంభించారు. అనంతరం కళావేదిక దాత కర్రీ సన్యాసి నాయుడు ను పెదబాబు, ఆలయ సభ్యులు ఘనంగా సత్కరించారు. సామూహిక దంపతులచే వీర వెంకట సత్యనారాయణ స్వామి వ్రతాలు ఘనంగా జరిగాయి. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ



సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్,, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

# రాష్ట్ర ముఖ్యమంత్రికి ఘన స్వాగతం పలికిన అనకాపల్లి ఎం.పీ



**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** విశాఖ జిల్లాలో నిర్వహిస్తున్న 28 వ జాతీయ ఈ గవర్నెన్స్ కాన్ఫరెన్స్ లో పాల్గొనేందుకు సోమవారం ఉదయం హెలికాప్టర్ ద్వారా బీచ్ రోడ్డులో గల కోస్టల్ బ్యాటరీ వద్ద హెలిపాడ్ చేరుకున్న రాష్ట్ర ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కి స్థానిక నేతలు, అధికారులతో కలసి రైల్వే స్టాండింగ్ కమిటీ చైర్మన్, అనకాపల్లి పార్లమెంట్ సభ్యులు డాక్టర్ సి.ఎం రమేష్ ఘనంగా స్వాగతం పలికారు.

# ఈవీఎం గోదాముల వద్ద అప్రమత్తంగా ఉండాలి కలెక్టర్







**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** జిల్లా కలెక్టర్ విజయ కృష్ణన్ సోమవారం ఉదయం నెలవారీ తనిఖీ లో భాగంగా జిల్లా ఎస్.పి. కార్యాలయం ప్రాంగణంలో ఉన్న ఈవీఎం గోదాములను పరిశీలించారు. ఈ సందర్భంగా ఆమెతో పాటు అనకాపల్లి ఆర్డీవో షేక్ అయిషా, డిఆర్ఓ వై. సత్యనారాయణరావు, రాజకీయ పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు. తనిఖీ సమయంలో కలెక్టర్ గోదాముల వద్ద భద్రతా పరిస్థితులను పరిశీలించి, సీసీ కెమెరాల పనితీరును, ప్రధాన ద్వారానికి అమర్చిన సీళ్లను పరిశీలించారు. అనంతరం విజిటింగ్ రిజిస్టర్‌లో సంతకం చేసి, సిబ్బంది ఎల్లప్పుడూ అప్రమత్తంగా ఉండాలని సూచించారు. అదనంగా భద్రతా ప్రమాణాల పై అధికారులకు, సిబ్బందికి పలు సూచనలు చేస్తూ, లాగ్ బుక్ నిర్వహణ, ఇతర అంశాల పై రాజకీయ పార్టీల నేతలతో చర్చించారు. ఈ కార్యక్రమంలో కలక్టరేట్ పరిపాలనాధికారి విజయ్ కుమార్, జిల్లా ఎన్నికల విభాగం సిబ్బంది, తెలుగుదేశం, వైసీపీ, కాంగ్రెస్, ఆప్, సిపిఎం పార్టీల ప్రతినిధులు పాల్గొన్నారు.


# ఘనంగా శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** గౌరీ పంచాయతన దేవాలయంలో సోమవారం శ్రీదేవి నవరాత్రి మహోత్సవాలు ఘనంగా ప్రారంభమయ్యాయి. అర్చకులు అంపోలు గోపాల కృష్ణ శర్మ , అంపోలు రాంప్రసాద్ శర్మ ఆధ్వర్యంలో ఆలయ మండపంలో శ్రీదేవి నవరాత్రుల కలశ స్థాపన, ప్రత్యేక పూజలు నిర్వహించారు. మొదటి రోజు అమ్మవారిని గాయత్రి దేవిగా భక్తులకు దర్శనమిచ్చారు. భక్తులు అమ్మవారి దర్శించుకొని తీర్థ ప్రసాదాలు స్వీకరించారు. ఈ కార్యక్రమంలో ఆలయ అధ్యక్షులు కర్రి సన్యాసినాయుడు, కార్యదర్శి బొడ్డేడ రామ సత్యనారాయణ, కోశాధికారి శరగడం జగదీష్ , ఆళ్ళ మహాలక్ష్మి నాయుడు, మళ్ల సురేష్, యల్లపు వెంకటరమణ, ఆళ్ల ప్రసాద్ మరియు పాలకవర్గ సభ్యులు అధిక సంఖ్యలో భక్తులు పాల్గొనడం జరిగింది.

## దేశంలోనే ఏ ప్రాంతీయ పార్టీకి కోటి సభ్యత్వాలు లేవు.

- దేశంలో కోటి సభ్యత్వాలు ఉన్న ఏకైక పార్టీ టిడిపి...
- తెలుగుదేశం పార్టీలో కార్యకర్తల కుటుంబాలకు భరోసా కల్పించేందుకే ఇన్సూరెన్స్...
- టీడీపీలో కార్యకర్తల కుటుంబాలకు పెద్ద దిక్కుగా నారా లోకేష్ బాబు...
- తెలుగుదేశం పార్టీ అంటేనే గౌరవం టిడీపి కార్యకర్తగా చాలా గర్వపడుతున్నాం....
- కార్యకర్తకు కష్టం వస్తే ఆదుకోనే పార్టీ టిడిపి.



**కశింకోట, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** మండలం, నరసింగబిల్లి గ్రామంలో ఇటీవల మరణించిన టీడీపీ కార్యకర్త ఇంటికి వెళ్లి పరామర్శ. పార్టీ సభ్యత్వం తీసుకున్న కార్యకర్తల కరణం సత్యరావు మరణిస్తే ఐదు లక్షల రూపాయిల చెక్కు అందజేత. స్వయంగా టీడీపీ కార్యకర్త కరణం సత్యరావు ఇంటికి వెళ్లి వారి కుటుంబ సభ్యులకు చెక్కు అందజేసిన రాష్ట్ర అర్బన్ ఫైనాన్స్ అండ్ ఇన్ఫ్రాట్రక్చర్ కార్పొరేషన్ చైర్మన్, మాజీ శాసనసభ్యులు, అనకాపల్లి నియోజవర్గం టిడిపి ఇంచార్జ్ పీలా గోవింద సత్యనారాయణ. నిన్న రాత్రి కశింకోట మండలం, నరసింగబిల్లి గ్రామంలో ఇటీవల ప్రమాదవుశాత్తు మరణించిన కరణం సత్యరావు ఇంటికి టీడీపీ శ్రేణులతో కలిసి వెళ్లి వారి కుటుంబ సభ్యులను పరామర్శించారు. ఈ సందర్భంగా ఆయన గ్రామానికి చెందిన ఇటీవల ప్రమాదవుశాత్తు మరణించిన టీడీపీ కార్యకర్త కరణం సత్యరావు ఇంటికి వెళ్లి పార్టీ సభ్యత్వ ఇన్సూరెన్స్ నుండి మంజూరు అయిన ఐదు లక్షల రూపాయిల చెక్కును వారి కుటుంబ సభ్యులకు అందజేశారు. అంతకు ముందు గ్రామం లోని పర్యటించిన ఆయన టీడీపీ శ్రేణులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో పెద్ద ఎత్తున టీడీపీ నాయకులు కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

## మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుంది చల్లారపు.




**విశాకపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** మహిళ ఆరోగ్యంగా ఉంటేనే కుటుంబం బాగుంటుంది అని విషయంలో ప్రతి ఒక్కరూ జాగ్రత్తగా వ్యవహరించాలని, ప్రజారోగ్యానికి ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని రాష్ట్ర వెలమ కార్పొరేషన్ డైరెక్టర్, ఎస్.కోట ఎన్నికల పరిసరాకులు సి.హెచ్.రామ్మోహన్ నాయుడు స్పష్టం చేశారు. ఇటీవలే విశాఖలో ఏర్పాటు చేసిన స్వస్త్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమంలో కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ తో కలిసి ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పాల్గొని ఈ కార్యక్రమాన్ని ప్రారంభించారు. అందులో భాగంగానే 59 వ వార్డు ములగాడ ఎఫ్.ఆర్.యులో స్వస్త్ నారీ–సశక్త్ పరివార్ అభియాన్ కార్యక్రమాన్ని చేపట్టడం జరిగిందని అన్నారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ పేదల అభ్యున్నతి, మహిళల ఆరోగ్యం పై ప్రధాని మోదీ, ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు, శాసనసభ్యులు ప్రభుత్వ విప్ గణబాబు ప్రత్యేక దృష్టి పెట్టారని తెలిపారు. ఆసుపత్రి మహిళల ఆరోగ్యం, ముందస్తు జాగ్రత్తలు, సమాజ అవగాహన కల్పిస్తూ ముందు జాగ్రత్తలు ద్వారా ఆరోగ్య సంరక్షణను బలోపేతం చేయడం, పని చేసే మహిళలకు, వారి కుటుంబాలకు మెరుగైన వైద్య సేవలను అందించడం పై ఎన్డీఏ ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తోందని తెలిపారు, హాస్పటల్ లోపల ప్రజల్ని ఆరోగ్యం కోసం అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో వైద్యులు ఆశ వర్కర్లు అంగన్వాడీ టీచర్లు కూటమి నాయకులు తదితరులు పాల్గొన్నారు..

## విమానాశ్రయ నిర్వాసితుల సమస్యలను పరిష్కరించాలి యార్లగడ్డ

**గన్నవరం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** గన్నవరం విమానాశ్రయ విస్తరణ నిర్వాసితుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని ప్రభుత్వ విప్ గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు అసెంబ్లీలో కోరారు. శాసనసభ వర్షా కాల సమావేశంలో భాగంగా సోమవారం అసెంబ్లీలో మాట్లాడిన యార్లగడ్డ విమానాశ్రయ విస్తరణ కోసం 2015 వ సంవత్సరం గన్నవరం మండలం లోని దావాజీ గూడెం, బుద్దవరం, అల్లాపురం, అజ్జంపూడి గ్రామాల్లో 835 ఎకరాల భూమిని సేకరించారని,



భూములు ఇచ్చిన రైతుల సమస్యలు ఇంకా పరిష్కారానికి నోచుకోలేదన్నారు. రైతుల సమస్యలను తక్షణమే పరిష్కరించాలని విన్నవించారు. విమానాశ్రయ విస్తరణలో 423 మంది ఇళ్ళు కోల్పోగా వారిలో 300 మంది పేద ఎస్సీలు ఉన్నారని తెలిపారు. ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు పునరావాసం కోసం ఆర్ అండ్ ఆర్ ప్యాకేజీ ద్వారా ఒక్కొక్కరికి ఐదు సెంట్లు భూమిలో ఇళ్ళు నిర్మించి ఇచ్చేందుకు కాలనీ ఏర్పాటు చేశారని, ఈ కాలనీలో కనీస వసతులు లేవని, ఇక్కడ మౌలిక వసతుల కల్పనకు రూ.80 కోట్లు కేటాయించాలని కోరారు. అదే విధంగా ఇళ్ళు కోల్పోయిన నిర్వాసితులకు ఒక్కొక్కరికి తొమ్మిది లక్షల పరిహారంగా ఇవ్వాల్సి ఉందని, ఇందు నిమిత్తం రూ.59 కోట్లు కేటాయించాలని ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. దావాజీగూడెంలో మైక్రో కాల్వ నిర్మాణం కోసం 45 ఇళ్ళు తొలగించారని నిర్వాసితులకు వారికి రూ.50 వేలు చొప్పున అద్దె ఇవ్వాల్సి ఉందన్నారు. విమానాశ్రయానికి భూములు ఇచ్చిన రైతులకు రూ.27 కోట్లు కౌలు బకాయిలు విడుదల చేయాలని యార్లగడ్డ కోరారు. రూ.459 కోట్లతో చేపట్టిన విమానాశ్రయ టెర్మినల్ భవన నిర్మాణం వేగవంతం చేయాలన్నారు. విమానాశ్రయ విస్తరణ కోసం సీతారామచంద్రస్వామి ఆలయం, వల్లి దేవసేన సమేత సుబ్రహ్మణ్యేశ్వర స్వామి ఆలయాల భూములు 4.30 ఎకరాలు సేకరించారని ఆ భూములకు రాజధానిలో భూముల కేటాయించాలని అసెంబ్లీలో యార్లగడ్డ కోరారు.

# ఘనంగా పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలు.

- నియోజకవర్గ వ్యాప్తంగా సామాజిక సేవా కార్యక్రమాలు నిర్వహించిన తెదేపా శ్రేణులు.
- పేదలకు చీరలు, దుప్పట్లు అన్న ప్రసాదం పంపిణీ చేసిన తెదేపా నాయకులు.
- గ్రామ,వార్డులలో ఆనందోత్సవాల మధ్య కేక్ కటింగ్ చేసిన కార్యకర్తలు.

**ధర్మవరం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ పరిటాల శ్రీరామ్ జన్మదిన వేడుకలను నియోజకవర్గ వ్యాప్తంగా గ్రామ, వార్డులలో తెదేపాశ్రేణులు ఆనందోత్సవాల మధ్య ఘనంగా జరుపుకున్నారు. ఉదయం గాంధీనగర్ లోగల శివాలయంలో తెదేపా నాయకులు, కార్యకర్తలు, తెలుగు మహిళలు పరిటాల శ్రీరామ్ పేరిట ప్రత్యేక పూజలు నిర్వహించి, అభిషేకం, అర్చన చేయించారు. అనంతరం గాంధీ నగర్ తెదేపా కార్యాలయంలో సర్వమత ప్రార్థనలు నిర్వహించి పార్టీ శ్రేణుల మధ్య కేక్ కటింగ్ చేశారు. అనంతరం పేద ప్రజలకు అల్పాహార విందు అందజేశారు. ఎన్టీఆర్ సర్కిల్ లో గల ఎన్టీఆర్ విగ్రహానికి తెదేపా నాయకులు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం పట్టణ ప్రభుత్వ ఆసుపత్రిలో గల పేషంట్లకు బ్రెడ్లు, పండ్లు పంపిణీ చేశారు. మధ్యాహ్నం పట్టణంలో గల రెండు అన్నాక్యాంటీన్ లలో పేద ప్రజలకు అన్న ప్రసాదం అందజేశారు. అనంతరం నియోజకవర్గంలో గల పలు గ్రామ, వార్డులలో పేద ప్రజలకు చీరలు, దుప్పట్లు తెదేపా నాయకులు, కార్యకర్తలు పంపిణీ చేశారు. 26 వ వార్డ్ ఎల్ సి కె పురంలో తెదేపా శ్రేణులు పేద ప్రజలకు ఉచిత కంటి చికిత్స శిబిరం నిర్వహించారు. 25 వ వార్డ్ లో గల తెదేపా నాయకులు స్థానిక మున్సిపల్ హైస్కూల్లో స్వచ్ఛత సేవ కార్యక్రమాన్ని నిర్వహించి స్కూల్ ఆవరణలో గల పిచ్చి మొక్కలను శుభ్రం చేశారు. 22 వవార్డ్ సాయి నగర్ లోగల షిరిడి సాయిబాబా దేవాలయంలో స్థానిక తెదేపా నాయకులు పేదలకు అన్న ప్రసాదం పంపిణీ చేశారు. 23 వ వార్డ్ యాదవ వీధిలో తెదేప నాయకులు పేద మహిళలకు చీరలు పంపిణీ చేశారు.





# ఉత్సవ కావిడితో ఉపమాక వెంకన్న బ్రహ్మోత్సవాలు ప్రారంభం.

**నక్కపల్లి, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** నక్కపల్లి మండలం, ఉపమాక గ్రామంలో గరుడాద్రి పర్వతము పై స్వయం వ్యక్తంగా వేంచేసియున్న కల్కి వేంకటేశ్వర స్వామి వార్షిక బ్రహ్మోత్సవములు మంగళవారం ముహూర్తమును అనుసరించి ఉదయం తొమ్మిదిన్నర గంటలకు ఉత్సవ కావిడితో, స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు లాంచనంగా ప్రారంభం అవుతాయని దేవస్థానం ప్రధాన అర్చకుడు గొట్టుముక్కల వరప్రసాద్ ఆచార్యులు తెలిపారు. నేటి నుండి (మంగళవారం) నుండి అక్టోబర్ 2 వరకు పది రోజులు పాటు తిరుమల, తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో నిర్వహించే ఉత్సవాలకు సంబంధించి వివరాలను తెలియజేశారు. మంగళవారం ఉదయం ఉత్సవ కావిడితో గ్రామ తిరువీధి సేవ, సాయంత్రం 6 గంటలకు ఆలయంలో విశ్వక్సేన పూజ పుణ్యాహవాచనము, సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకీలో అదిష్ఠింప చేసి మృత్స్యగ్రహణ (పుట్టమన్ను) సేవతో గ్రామ తిరువీధి సేవ, రాత్రి అశ్వ వాహనం పై ఉభయనాంచారులతో కూడిన కల్కి వెంకటేశ్వర స్వామి ఉత్సవమూర్తులను అధిష్టింప చేసి గ్రామ తిరువీధి సేవ, అనంతరం నిత్య సేవాకాలములు ప్రసాద నివేదనలు, నీరాజన మంత్రపుష్పములు, తీర్థ గోష్టి తాత్కాలిక యాగశాలలో విశేష హెూమాలు చతుస్థాన అర్చనలతో మొదటి రోజు కార్యక్రమాలు పూర్తి అవుతాయి. 24 వ తేదీ బుధవారం ఉదయం బేరి పూజ, పెద్ద పల్లకిలో స్వామివారి తిరువీధి సేవతో మాడ వీధులలో అష్టదిక్పాలకుల ఆవాహన ఉదయం 11:30 గంటలకు ఆలయంలో ధ్వజారోహణ నిర్వహిస్తారు. రాత్రి శేష తల్ప వాహనం పై స్వామివారి తెలివిది సేవ జరుగుతుంది. 25 వ తేదీ గురువారం నాడు ఉదయం రాజాధిరాజ వాహనము పైన రాత్రి హంస వాహనము పైన స్వామివారి తిరువీధి సేవ జరుగుతుంది. 26 వ తేదీ శుక్రవారం ఉదయం సప్పరం వాహనము పైన రాత్రి పెద్ద పల్లకి వాహనం పైన స్వామి వారి తిరువీధి సేవలు జరుగుతాయి.



27 వ తేదీ శనివారం ఉదయం ఆంజనేయ వాహనము పైన రాత్రి లక్క గరుడ వాహనము పైన స్వామివారి తిరువీధి సేవలు నిర్వహిస్తారు.
28 వ తేదీ ఆదివారం ఉదయం సప్పరం వాహనము పైన రాత్రి రాజాధిరాజ వాహనము పైన స్వామివారి తిరిగి సేవలో జరుగుతాయి. 29 వ తేదీ సోమవారం సాయంత్రం విశేషంగా గరుడవాహన సేవతో వసంతోత్సవ కార్యక్రమం జరుగుతుంది. 30 వ తేదీ మంగళవారం రాత్రి రథోత్సవ కార్యక్రమంలో భాగంగా పుణ్యకోటి వాహనము పై స్వామివారి తిరువీధి సేవ జరుగుతుంది. ఒకటవ తేదీ బుధవారం సాయంత్రం మృగ వేట కార్యక్రమంలో భాగంగా స్వామివారిని బంధుర సరస్సు ( పుష్కరిణి) వద్దకు తీసుకుని వెళ్లి మృగ వేట కార్యక్రమాన్ని నిర్వహించి అనంతరం గజ వాహనంపై స్వామి వారి తిరువీధి సేవ నిర్వహిస్తారు. రెండవ తేదీ గురువారం ఉదయం సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో అధిష్టింపజేసి గ్రామ బలి విసర్జనలు పూర్తి చేసిన తర్వాత ఆలయంలో గల తాత్కాలిక యాగశాలలో మహా పూర్ణాహుతి కార్యక్రమాన్ని నిర్వహిస్తారు. అనంతరం వినోదోత్సవము లక్ష్మీ సంవాదము కంకణ విసర్జనలు అనంతరం స్వామివారి పుష్కరిణిలో శ్రీ సుదర్శన పెరుమాళ్ వారితో చక్రవారి స్నానము (అవబృథం) అనంతరం స్వామివారి ఉత్సవ మూర్తులకు స్నపన తిరుమంజన సేవా కార్యక్రమం (అభిషేకం) విశేష ప్రసాద నివేదనలు నీరాజనా మంత్రపుష్పములు తీర్థ గోష్టి ప్రసాద వినియోగము నిర్వహిస్తారు. సాయంత్రం ఆలయంలో గల అష్టదిక్పాలకు బలి విసర్జన ధ్వజ అవరోహణ కార్యక్రమము స్వామివారి ఆస్థాన మండపంలో ద్వాదశ తిరువారాధన, విశేష ప్రసాద నివేదనలు నీరాజన మంత్రం పుష్పములు తీర్థ గోష్టి ప్రసాదం వినియోగము నిర్వహిస్తారు. అనంతరం రాత్రి పవళింప సేవ నిర్వహించడంతో స్వామివారి వార్షిక బ్రహ్మోత్సవములు పూర్తవుతాయి.

బ్రహ్మోత్సవాల సందర్భంగా 24 వ తేదీ రాత్రి నుండి అక్టోబరు రెండవ తేదీ ఉదయం వరకు శ్రీ సుదర్శన పెరుమాళ్ వారిని పల్లకిలో వేంచేపు చేసి గ్రామ బలిహరణలు నిర్వహించడం జరుగుతుంది. శరన్నవరాత్రి మహెూత్సవములు సందర్భముగా పది రోజులు పాటు సాయంత్రం 6 గంటలకు గోదాదేవి అమ్మవారి మూలవిరాట్ సన్నిధి వద్ద లక్ష్మీ సహస్ర కుంకుమ పూజలు నిర్వహించబడతాయి.
స్వామివారి ఉత్సవములకు సంబంధించి తిరుమల తిరుపతి దేవస్థానం వారి ఆధ్వర్యంలో భక్తులకు ఎటువంటి అసౌకర్యం కలగకుండా చలువ పందిర్లు మంచినీటి సౌకర్యం తదితర ఏర్పాట్లు పూర్తి చేశారు.

# పేదల బడ్డీలు తొలగింపు పై వాసుపల్లి ఆగ్రహాం..

- ఇది ఆపరేషన్ లంగ్స్ కాదు..ఆపరేషన్ స్టమక్.
- పేదల పొట్ట కొట్టడమేనా.. కూటమి ప్రభుత్వ అభివృద్ధి?.
- సంక్షేమం ఇవ్వలేరు,అభివృద్ధి చేతకాదు.
- పేదలకు న్యాయం చేయాలంటూ దక్షిణ నియోజకవర్గం వైసిపి నాయకులు ధర్నా.

**విశాఖపట్నం, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** నగరంలో చిరు వ్యాపారుల కడుపు కొడుతూ జీవీఎంసీ చేపట్టిన తోపుడు బండ్లు, బడ్డీలు తొలగింపు పై దక్షిణ నియోజకవర్గ వైసిపి సమన్వయకర్త, మాజీ ఎమ్మెల్యే వాసుపల్లి గణేష్ కుమార్ ఆగ్రహం వ్యక్తం చేశారు. జీవీఎంసీ ప్రాంతంలో దక్షిణ వైసీపీ శ్రేణులతో కలిసి సోమవారం ఆపరేషన్ స్టమక్ పేరుతో నిరసన కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా వాసుపల్లి మాట్లాడుతూ జీవీఎంసీ అధికారులు ఎటువంటి నోటీసులు ఇవ్వకుండా చిరు వ్యాపారుల బళ్ళను తొలగించడం దుర్మార్గమన్నారు. నమ్మి ఓటు వేసి గెలిపించినందుకు చంద్రబాబు, పవన్ కళ్యాణ్ పేదల కడుపు కొడుతున్నారని మండిపడ్డారు. పరిపాలన చేతకాకపోతే గద్దె దిగిపోవాలన్నారు. ఎన్నికల ముందు ప్రశ్నిస్తామంటూ ప్రసంగాలతో ఊగిపోయిన పవన్ కళ్యాణ్ డిప్యూటీ సీఎం పదవి పొంది సినిమాలకు మొగ్గు చూపిస్తున్నాడని వాసుపల్లి ఎద్దేవా చేశారు. 40 ఏళ్ల రాజకీయ ఇండస్ట్రీ అని అబద్దాల చంద్రబాబు కి ముందు నుండి పేదలు, అట్టడుగు కులాలు వారు అంటే చిన్న చూపేనని వాసుపల్లి అన్నారు. కూటమి ప్రభుత్వం తక్షణమే పేదల పొట్ట కొట్టే బడ్డీలు తొలగింపులు ఆపకపోతే వారికి అండగా వైసిపి పోరాటం చేయడానికి సిద్ధమని వాసుపల్లి తెలిపారు. స్టేట్ క్రిస్టియన్ మైనారిటీ సెల్ ప్రెసిడెంట్ బోలవరపు జాన్ వెస్లీ, స్టేట్ అధికార ప్రతినిధి కొండ రాజీవ్ గాంధీ, వైస్సార్సీపీ జిల్లా అధికార ప్రతినిధి దొడ్డి రామానంద్, జిల్లా సెకరెటరీ పద్మనాభ అమ్మాజీ, అభిరెడ్డి అడివిషు రెడ్డి, స్టేట్ ఆర్టిఐ సెక్రటరీ దశమంతుల చిన్ని, స్టేట్ మేధావిలా విభాగం సెక్రటరీ ఈతలపాక విజయ్, స్టేట్ సంస్కృత విభాగం సెక్రటరీ సాగర్, స్టేట్ మహిళా విభాగం జాయింట్ సెక్రెటరీ బోర విజయలక్ష్మి శ్రీనివాస్ రెడ్డి, జిల్లా బీసీ సెల్ ప్రెసిడెంట్ సనపల రవీంద్ర భారత్, ఆర్టిఐ అధ్యక్షులు వద్దది దిలీప్, మాజీ కార్పొరేటర్ పచ్చిపెల్లి రాము, వార్డ్ ల అధ్యక్షులు, బాధితులు, తదితరులు పాల్గొన్నారు.





# స్టాఫ్ వెల్ఫేర్ ఫండ్ అన్యాక్రాంత పై న్యాయం చేయాలని మంత్రి సవిత వినతి





**విజయవాడ, పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** తాడేపల్లి బిసి సంక్షేమ శాఖా మంత్రి క్యాంప్ కార్యాలయంలో సెడ్స్ మాజీ ఉద్యోగులు పెనుకొండ ఎమ్మెల్యే, బిసి సంక్షేమ శాఖా మంత్రి సవిత ను కలసి వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా సోమవారం సోషియల్ ఎడ్యుకేషన్ అండ్ డెవలప్మెంట్ సొసైటీ (సెడ్స్) సభ్యులు సమస్యను సవిత కు వివరించారు. తాము ఆనందపురం, సోమందేపల్లి మండలం నందు 20 నుండి, 30 సంవత్సరాలుగా పనిచేయడం జరిగిందని, సంస్థ యందు పనిచేస్తున్నప్పుడు ఉద్యోగుల యొక్క అభివృద్ధి కొరకు స్టాఫ్ వెల్ఫేర్ ఫండ్ బ్యాంక్ ఖాతా (ఎస్బి అకౌంట్, 11139087990), స్టేట్ బ్యాంక్ ఆఫ్ ఇండియా, పెనుకొండ నందు తెరచి, ప్రతి నెల స్టాఫ్ కాంట్రి బ్యూషన్ మొదలైన ఆదాయ వనరులను ఆ బ్యాంకు ఖాతాలో జమ చేయడం పరిపాటి. సంస్థ అధ్యకులు రాజెన్ జాషువా స్టాఫ్ వెల్ఫేర్ ఫండ్ బ్యాంకు ఖాతా నుండి డబ్బులు విత్ డ్రా చేసుకొని తన పేరుమీద తొమ్మిది ఇంటి స్థలాలు సర్వే నెంబర్, 671, మడకశిర రోడ్డు, పెనుకొండ నందు (డాక్యుమెంట్ నెంబర్: 2336/2004 - 0.10 సెంట్లు, 2337/2004 - 0.20 సెంట్లు) రిజిస్టర్ చేసుకొన్నారని తెలిపారు. ఈ రిజిస్ట్రేషన్ ఒరిజినల్ పత్రాలు మాకు ఇచ్చి, తరువాత మాకు రిజిస్ట్రేషన్ చేసి ఇస్తామని చెప్పారు. ఇదే విషయాన్ని సెడ్స్ లెటర్ పాడ్ మీద ఒక లెటర్ తయారుచేసి అందులో 20 సంవత్సరాల పైబడిన ఉద్యోగులకు ఇంటి స్థలాలు ఇస్తామని హామీగా మాకు ఆ లెటర్ యొక్క నకలు కాపీ ఇవ్వడం జరిగింది. ఇదివరకే మేము చాలా సార్లు ఈ ఇంటి స్థలాలు మాకు ఇవ్వమని అడగడం జరిగింది, కానీ దాన్ని దాటవేస్తూ కాలయాపన చేసారు. ఇప్పుడు మాకు మోసం చేసి సంస్థ సి.ఇ.ఒ మానిల్ జాషువ ఆ ఇంటి స్థలాలు అమ్మకమునకు పెట్టారని తెలిసి లాయర్ నోటీసులు పంపించామని, లాయర్ నోటీసులకు ఇంతవరకు బదులు లేదు. సెడ్స్ సంస్థ అధ్యక్షులు రాజెన్ జాషువ కు రోడ్డు ప్రమాదంలో తలకు బలమైన గాయం అయి, ఎవరిని గుర్తు పట్టే పరిస్థితికి వచ్చారు. ఆ సమయంలో సి.ఇ. ఒ మానిల్ జాషువ తన కుమారుడు రోహిత్ జాషువ, కుమార్తె రాష్నా లీలాని జాషువ పేరు మీద ధర్మవరం రిజిస్ట్రేషన్ కార్యాలయంలో 25-01-2018 వ తేదీన దాన విక్రయం చేశారు. మాకు మోసం చేసిన సంస్థ నుండి మాకు తగిన న్యాయము చేసి మా ఇంటి స్థలాలు మాకు ఇప్పించవలెనని పెనుకొండ ఎమ్మెల్యే, బిసి సంక్షేమ శాఖా మంత్రి శ్రీమతి సవిత ని వీరు కోరారు. దానికి పెనుకొండ ఎమ్మెల్యే, బిసి సంక్షేమ శాఖా మంత్రి సవిత స్పందించి తగిన న్యాయం చేస్తామని హామీ ఇచ్చారు.

# అణు డిమాండ్ వదిలేస్తే అమెరికాతో చర్చలకు సిద్ధం కిమ్



**సియోల్: , పెన్ సత్తా, సెప్టెంబర్ 22:** అమెరికా అణు నిరాయుధీకరణ డిమాండ్‌ను వదిలేస్తే, చర్చలకు సిద్ధమని ఉత్తర కొరియా నేత కిమ్ జోంగ్ ఉన్ తెలిపారు. ఆదివారం ఉత్తర కొరియా సుప్రీం పీపుల్స్ అసెంబ్లీలో ఆయన ప్రసంగం చేశారు. ఈ ప్రసంగంలో అమెరికా%-%దక్షిణ కొరియా నుంచి వస్తున్న బెదిరింపుల కారణంగా అణ్వాయుధాలు నిర్మించామని తెలిపారు. ఉత్తర కొరియాను బలహీనపరచేలా ఆ దేశాల ప్రతిపాదించిన చర్చలు ఉన్నాయని ఆయన అన్నారు. దశలవారీ అణు నిరాయుధీకరణ ప్రతిపాదన చేస్తున్నారని తెలిపారు. అణ్వాయుధాలు తమ దేశ భద్రతకే కాదని, మనుగడకూ అవసరమని అన్నారు. దక్షిణ కొరియా ప్రతిపాదించిన దశలవారీ అణు నిరాయుధీకరణను తిరస్కరించారు. జూన్‌లో పదవీ బాధ్యతలు స్వీకరించిన దక్షిణ కొరియా అధ్యక్షురాలు లీ జే మ్యుంగ్ శాంతి ప్రతిపాదనలు చేశారు. ఉత్తర కొరియాతో చర్చలు మొదలుపెట్టడానికి సరైన వాతావరణం అవసరమని, అందులో ట్రంప్ కీలక పాత్ర పోషించగలడని చెప్పారు.

# కే వీసా అంటూ చైనా చైనా కొత్త వీసా విధానం

## అమెరికా హెచ్-1బి షాక్ ఇచ్చే దిశగా చైనా వీసా

**చైనా :** యువ, ప్రతిభావంతులైన నిపుణులను ఆకర్షించే లక్ష్యంతో చైనా సరికొత్త కే వీసా విధానాన్ని ప్రవేశపెట్టింది. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న సైన్స్, టెక్నాలజీ, ఇంజినీరింగ్, మ్యాథమెటిక్స్ (స్టెమ్) రంగాల లోని ప్రతిభావంతులను తమ దేశానికి ఆహ్వానిస్తుంది. ఆగస్టులో ఆమోదం పొందిన ఈ వీసా అక్టోబర్ 1, 2025 నుంచి అమల్లోకి రానుంది. ప్రస్తుతం చాలా దేశాలు వర్క్ వీసా నిబంధనలను కఠినతరం చేస్తుంటే, చైనా మాత్రం సరళమైన విధానాన్ని తీసుకురావడం సర్వత్రా చర్చనీయాంశం అవుతోంది. పరిశీలకులు దీన్ని అమెరికా హెచ్-1బి వీసాకు చైనా ప్రత్యామ్నాయంగా అభివర్ణిస్తున్నారు. ముఖ్యంగా అమెరికా ఇటీవల హెచ్-1బి దరఖాస్తుల పై ఏటా 100,000 డాలర్ల రుసుము విధించడంతో దక్షిణాసియా టెక్ నిపుణులు ఆందోళన చెందుతున్నారు. ఈ నేపథ్యంలో చైనా ప్రవేశపెట్టిన ఈ కే వీసా ఒక ప్రత్యామ్నాయ గమ్యంగా నిలుస్తుందని భావిస్తున్నారు. కే వీసా కు ఎవరు అర్హులు ?, చైనా న్యాయ మంత్రిత్వ శాఖ ప్రకారం దేశీయ లేదా విదేశీ విశ్వవిద్యాలయాలు, పరిశోధనా సంస్థల నుంచి స్టెమ్ రంగాలలో బ్యాచిలర్ డిగ్రీ లేదా అంతకంటే ఎక్కువ అర్హత పొందిన వారు. బోధన లేదా పరిశోధనలో నిమగ్నమై ఉన్న యువ శాస్త్రవేత్తలు. స్టార్టప్‌లు, ఇన్నోవేషన్ ప్రాజెక్టుల్లో పాల్గొంటున్న నిపుణులు. విద్యార్హతల ధ్రువీకరణ పత్రాలు. వృత్తిపరమైన లేదా పరిశోధనా అనుభవ రుజువులు. వ్యక్తిగత రికార్డులు, పాస్‌పోర్ట్ కాపీలు. ఇవన్నీ చైనా రాయబార కార్యాలయాలు, కాన్సులేట్లు ద్వారా సమర్పించాలి. ( పూర్తి మార్గదర్శకాలు త్వరలో విడుదల కానున్నాయి).




సాధారణ వర్క్ వీసాలతో పోలిస్తే కే వీసాకు అనేక ప్రయోజనాలు ఉన్నాయి: బహుళ ప్రవేశాలు, సుదీర్ఘ కాలపరిమితి, పొడిగించిన బస అవకాశాలు. దేశీయ యజమాని ఆహ్వానం అవసరం లేకపోవడం. అధ్యయనం, పరిశోధన, సాంస్కృతిక మార్పిడులు, స్టార్టప్‌లు, వ్యాపార కార్యకలాపాల్లో పాల్గొనడం. ఇక చైనా గత కొన్నేళ్లుగా తమ దేశంలోకి ప్రవేశ నిబంధనలను క్రమంగా సడలిస్తోంది. ఇప్పటికే వీసా రహిత ప్రవేశాన్ని విస్తరించింది. 55 దేశాల ప్రయాణికులకు 240 గంటల వీసా రహిత రవాణా అనుమతిస్తోంది. 75 దేశాలతో వీసా రహిత మినహాయింపు ఒప్పందాలు కుదుర్చుకుంది. 2025 మొదటి అర్ధభాగం లోనే 38.05 మిలియన్ విదేశీయులు చైనాకు వచ్చారు. ఇది గత సంవత్సరంతో పోలిస్తే 30.2% పెరుగుదలగా చెబుతున్నారు. ఇప్పుడు కూడా అమెరికా హెచ్-1బి ఫీజు పెంపు తర్వాత చాలా మంది దక్షిణాసియా నిపుణులు, ముఖ్యంగా భారతీయులు, అమెరికా వృత్తి అవకాశాలను పునఃపరిశీలిస్తున్నారు. ఈ క్రమంలో చైనా కొత్త వీసా విధానం ఒక ప్రత్యామ్నాయ మార్గంగా నిలుస్తుంది.

# ఓటరు జాబితాలో అభ్యంతరాలు ఉంటే తెలపండి.

- జిల్లా రెవెన్యూ అధికారి వై. సత్యన్నారాయణ రావు.



**అనకాపల్లి, పెన్ సత్తా, సెప్టంబర్,22 :** ఓటరు జాబితా తయారీ ప్రక్రియలో సమస్యలు, పొరపాట్లు వంటి అభ్యంతరాలు ఉంటే రాజకీయ పార్టీల నేతలు తమ దృష్టి కి తీసుకురావాలని జిల్లా రెవిన్యూ అధికారి వై సత్యన్నారాయణ రావు సూచించారు. కేంద్ర ఎన్నికల సంఘం ఓటరు జాబితా గురించి ప్రతి నెల రాజకీయ పార్టీల నేతలతో సమావేశాన్ని ఏర్పాటు చెయ్యమని ఆదేశించిన సందర్భంగా సోమవారం కలెక్టర్ కార్యాలయం తమ ఛాంబర్ లో వివిధ రాజకీయ పార్టీల నేతలతో మాసంతపు సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఓటరు జాబితా లోని సమస్యలను ఎన్నికల కమిషన్ దృష్టికి తీసుకువెళ్లాలనే లక్ష్యం తోనే ఈ సమావేశాన్ని ఏర్పాటు చేశామని డి.ఆర్.ఓ. తెలిపారు. సవరించిన ఫార్మాట్‌లో ఉన్న బిఎల్ఎ ల సమాచారాన్ని ప్రభుత్వానికి అందించాలని, ఇప్పటికే ఉన్న బిఎల్ఎ ల వివరాలను సవరించిన బిఎల్ఎ-2 ఫార్మాట్ లో సంబంధిత ఈఆర్ఓ లకు వెంటనే అందించాలని తెలిపారు. ఎస్ఎస్ఆర్ ఎస్ఎస్ఆర్-2026 సమయంలో ఓటర్ల జాబితాలో కొత్త ఓటర్లను చేర్చడాన్ని దృష్టిలో ఉంచుకుని, అన్ని ఎన్నికల రిజిస్ట్రేషన్ అధికారులకు 1,150 కంటే ఎక్కువ ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలలో కొత్త భవనాలను గుర్తించాలని ఆదేశాలు జారీ చేయబడ్డాయన్నారు. హేతు బద్ధీకరణకు సన్నాహక సమయంలో, 1,150 కంటే ఎక్కువ మంది ఓటర్లు ఉన్న పోలింగ్ కేంద్రాలను, అదనపు ఓటర్లను ఒకే పోలింగ్ ప్రాంతంలో తక్కువ మంది ఓటర్లు ఉన్న సమీప పోలింగ్ కేంద్రాలకు తరలించడం ద్వారా 1,150 కంటే తక్కువకు పరిమితం చేస్తారన్నారు. జిల్లా లోని 6 అసెంబ్లీ నియోజకవర్గాల ఎలక్టోరల్ రిజిస్ట్రేషన్ అధికారులు, జిల్లా ఎన్నికల అధికారి ప్రతి నెలా రాజకీయ పార్టీలతో నెలవారీ సమావేశాలు నిర్వహిస్తున్నారని, సంబంధిత బిఎల్ఓ ల సమన్వయంతో సంబంధిత పోలింగ్ స్టేషన్‌లను ధృవీకరించాలని, తప్పిపోయిన ప్రాంతాలకు సంబంధించిన ఓటర్ల జాబితాలో ఏవైనా వ్యత్యాసాలు ఉంటే, ప్రాంతాల తప్పుడు మ్యా పింగ్, పోలింగ్ ప్రాంతాలలో లేని పోలింగ్ స్టేషన్ లకు జతచేయబడిన ఓటర్లు మొదలైన వాటి గురించి ఈఆర్ఓ దృష్టికి తీసుకురావాలని బిఎల్ఎ లను ఆదేశించాలని అభ్యర్థించారు. ఎన్నికల కమిషన్ నుండి షెడ్యూల్ అందిన తర్వాత, ఈఆర్ఓ లు తయారుచేసిన ప్రస్తుత తాత్కాలిక ప్రతిపాదనలతో హేతుబద్ధీకరణ పని నిర్వహించ బడుతుంది, వాటాదారులు లేవనెత్తిన సూచనలు, అభ్యంతరాలను పరిగణన లోకి తీసుకుంటారని పేర్కొన్నారు. తప్పులు లేని ఓటర్ల జాబితాలను తయారు చేయడంలో జిల్లా యంత్రాంగానికి సహకరించాలని అందరు ప్రతినిధులను అభ్యర్థించారు. అనంతరం వివిధ రాజకీయ పార్టీ నేతలు లేవనెత్తిన సందేహాలను డీఆర్ఓ నివృత్తి చేసారు.

ఈ సమావేశంలో తెలుగుదేశం,బి.జె.పి, వైసీపీ, ఆప్ పార్టీ, సి.పి.ఎం పార్టీల ప్రతినిధులు బి. శ్రీనివాసరావు, రమేష్, కె.హరినాధబాబు, సూరిబాబు, ఉమామహేశ్వర రావు, ఎన్నికల సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# ప్రజారోగ్యానికి కూటమి ప్రభుత్వం అత్యంత ప్రాధాన్యత యార్లగడ్డ





**గన్నవరం పెన్ సత్తా, సెప్టంబర్,22 ::** పేద ప్రజల ఆరోగ్య సంరక్షణకు కూటమి ప్రభుత్వం పెద్దపీట వేస్తుందని ప్రభుత్వ విప్, గన్నవరం ఎమ్మెల్యే యార్లగడ్డ వెంకట్రావు తెలిపారు. గన్నవరం నియోజకవర్గం లోని పలువురు రోగులకు ఎమ్మెల్యే యార్లగడ్డ సిఫార్సు మేరకు మంజూరైన ముఖ్యమంత్రి సహాయ నిధి చెక్కులను, ఎల్ఓసి లను ఆదివారం రాత్రి క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో రోగుల కుటుంబ సభ్యులకు ఎమ్మెల్యే అందచేశారు. బాపులపాడు మండలం మడిచర్ల గ్రామానికి చెందిన కంపసాటి తిమోతికి రూ. 1.50 లక్షలు, ఉంగుటూరు గ్రామానికి చెందిన కాజా సత్యనారాయణ కు రూ.1.75 లక్షలు ఎల్వసిలను, వీటితోపాటు బాపులపాడు మండలంలో ఐదుగురికి రూ.2.70 లక్షలు, గన్నవరం మండలంలో ఆరుగురికి రూ. 3.06 లక్షలు, ఉంగుటూరు మండలంలో ఆరుగురికి రూ.2.65 లక్షలు, విజయవాడ రూరల్ మండలం లోని ఏడుగురికి రూ. 3.44 లక్షల సీఎంఆర్ఎఫ్ చెక్కులను యార్లగడ్డ అందించారు. ఈ సందర్భంగా యార్లగడ్డ మాట్లాడుతూ రాష్ట్రం లోని ప్రజలందరికి ఉచితంగా వైద్య సేవలు అందించాలనే లక్ష్యంతో రూ.25 లక్షల వరకు హెల్త్ ఇన్సూరెన్స్ పథకాన్ని ప్రవేశపెట్టేందుకు ప్రభుత్వం సన్నాహాలు చేస్తున్నట్లు తెలిపారు. ఈ పథకం అమల్లోకి వస్తే పేద మధ్యతరగతి ప్రజలకు ఉచిత వైద్య సేవలు అందుతాయని భరోసా ఇచ్చారు. ఆర్థికంగా ఇబ్బందులు ఉన్నప్పటికీ సంక్షేమ, అభివృద్ధి కార్యక్రమాలను ముందుకు తీసుకువెళుతున్న ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కు ప్రతి ఒక్కరూ మద్దతు నివ్వాలని పిలుపునిచ్చారు. గన్నవరం నియోజకవర్గ అభివృద్ధికి ప్రజలందరూ తమ సహాయ సహకారాలు అందించాలని ఈ సందర్భంగా ఎమ్మెల్యే వెంకట్రావ్ విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు కొల్లా ఆనందకుమార్, దయ్యాల రాజేశ్వరరావు తదితరులు పాల్గొన్నారు.

## బాలీవుడ్ బ్రిలియన్స్‌తో తారా సుతారియా బీచ్ బేబ్



## చీరకట్టులో కవ్విస్తోన్న రెజీనా.. ఎంత అందంగా ఉందో!



రెజీనా కసాండ్రా.. 1988 డిసెంబర్ 13న తమిళనాడు చెన్నైలో జన్మించిన ఈమె.. మోడల్ గా తన కెరీర్ ను మొదలు పెట్టిం ది.. అలా మోడలింగ్ చేస్తున్న సమయంలోనే దర్శక నిర్మాతల కంట్లో పడ్డ ఈమె 2012లో ‘శివ మనసులో శృతి’ అనే సినిమా ద్వారా తెలుగు ప్రేక్షకులను పలకరించింది. మహేష్ బాబు బావ సుధీర్ బాబు హీరోగా వచ్చిన ఈ సినిమాలో తన అద్భుతమైన నటనతో అందరి దృష్టిని ఆకట్టుకుంది ఈ ముద్దుగుమ్మ. అంతేకాదు ఈ సినిమాలో అద్భుతమైన నటన కనబరిచినందుకుగానూ ఉత్తమ ఫిమేల్ తొలి పరిచయం విభాగంలో సైమా అవార్డును కూడా అందుకుంది.తర్వాత రొటీన్ లవ్ స్టోరీ, కొత్తజంట, పిల్ల నువ్వు లేని జీవితం, పవర్, రారా కృష్ణయ్య , సుబ్రహ్మణ్యం ఫర్ సేల్ అంటూ పలు చిత్రాలలో నటించింది. 2012లో తెలుగు తెరకు పరిచయమైనా.. 2005లోనే ఈమె సినీ రంగ ప్రవేశం జరిగిపోయింది. అలా 2005లో తమిళంలో వచ్చిన ‘కందనాళ్ ముదల్’ అనే సినిమా ద్వారా నటిగా ఇండస్ట్రీకి పరిచయమై.. అటు తమిళ్ ఇటు తెలుగు చిత్రాలలో నటించింది. ఇండస్ట్రీకి వచ్చి దాదాపు రెండు దశాబ్దాలకు పైగానే అవుతున్నా.. వరుస సినిమాలు చేసి ప్రేక్షకులను అలరిస్తున్న ఈమె.. ఇప్పటికీ వరుస ప్రాజెక్టులతో మరింత బిజీగా మారిపోయింది.ఒకవైపు సినిమాలు.. మరొకవైపు వెబ్ సిరీస్ లు అంటూ ప్రేక్షకులను అలరిస్తున్న రెజీనా చివరిగా ‘కేసరి చాప్టర్ 2’ అనే హిందీ చిత్రంతో ప్రేక్షకులను పలకరించింది. ప్రస్తుతం 5 తమిళ్ ప్రాజెక్టులలో నటిస్తోంది ఈ ముద్దుగుమ్మ. అలా నయనతార లీడ్రోల్ పోషిస్తూ వస్తున్న ‘మూకుత్తి అమ్మన్ 2’ సినిమాలో నటిస్తోంది. ప్రస్తుతం ఈ సినిమా షూటింగ్ జరుగుతోంది. దీనిని తెలుగులో అమ్మోరు తల్లి 2 గా రిలీజ్ చేయబోతున్నారు. ఈ సినిమాతో పాటు ఫ్లాష్ బ్యాక్, బోర్డర్, పార్టీ, కల్లా పార్ట్ వంటి చిత్రాలలో కూడా నటిస్తోంది. అలాగే మారీచికా అనే మలయాళం సినిమాతో పాటు సెక్షన్ 108 అనే హిందీ చిత్రంలో కూడా నటిస్తోంది.అంతేకాదు ప్రస్తుతం తెలుగులో బుల్లితెరపై ఢీ వంటి షోలలో కూడా నటిస్తూ సందడి చేస్తోంది రెజీనా కసాండ్రా. అభిమానులను అలరించడానికి ఈ మధ్య ఎక్కువగా సోషల్ మీడియాను ఫాలో అవుతున్న విషయం తెలిసిందే. అందులో భాగంగానే తాజాగా చీరకట్టులో కనిపించి అభిమానులను అబ్బురపరిచింది. ముత్యాలతో చాలా అందంగా డిజైన్ చేసిన చీర ధరించి తన అందంతో అభిమానులను సైతం ఆకట్టుకుంది.రెజీనా కసాండ్రా షేర్ చేసిన ఈ చీర ఫోటోలు ఇప్పుడు సోషల్ మీడియాలో చాలా వైరల్ గా మారుతున్నాయి. అమ్మడి అందానికి అభిమానులు ఫిదా అవుతున్నారు ఇక రెజీనా వ్యక్తిగత విషయానికి వస్తే.. 37 సంవత్సరాల వయసు వచ్చిన ఇంకా వివాహం చేసుకోకపోవడంతో అభిమానులు పెళ్లెప్పుడు చేసుకుంటారు అంటూ పెద్ద ఎత్తున డిమాండ్ చేస్తున్నారు. మరి ఈ ముద్దుగుమ్మ ఎప్పుడు పెళ్లి ప్రకటన చేస్తుందో చూడాలి.

## భారీ షెడ్యూల్ కోసం ఫ్లైట్ ఎక్కుతోన్న స్టార్లు!




స్టార్ హీరోల చిత్రాల షూటింగ్ అంటే విదేశీల్లో తప్పనిసరి. స్టోరీ డిమాండ్ మేరకు ఖండాలు తప్పక దాటాల్సిందే. అందులోనూ పాన్ ఇండియా సినిమాలంటే ఎంత మాత్రం రాజీపడటానికి ఆస్కారం ఉండదు. ఒకవేళ రాజీ పడి సెట్స్ వేసినా? వాస్తవ లొకేషన్లలో చూసిన ఫీల్ రాదు. ఖర్చు కూడా ఎక్కడా తగ్గదు. సెట్ల కోసం కోట్లు ఖర్చుచేయాల్సి వస్తుంది. ఈ నేపథ్యంలోనే వీలైనంత వరకూ ఫారిన్ షెడ్యూల్స్ తప్పక ఉంటాయి. ప్రస్తుతం ఐకాన్ స్టార్ అలు అర్జున్ కథానాయకుడిగా అట్లీ దర్శకత్వంలో పాన్ ఇండి యాలో ఓ చిత్రం తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే.

**50 రోజులు మండే ఎండల్లోనే:**

ఈ సినిమా షూటింగ్ మొదలైన నాటి నుంచి స్వదేశంలోనే చిత్రీకరణ జరుగుతోంది. ముంబై వేదికగానే షూటింగ్ జరుగుతోంది. ముంబైలోనే కొన్ని సెట్లు వేసి చిత్రీకరిస్తున్నారు. అవసరం మేర స్థానికంగా వివిధ లొకేషన్లలో షూటింగ్ చేస్తున్నారు. త్వరలోనే ముంబై షూట్ ముగియనుందని తెలుస్తోంది. తదుపరి కొత్త షెడ్యూల్ అబుదాబిలో ప్లాన్ చేస్తున్నారు. ఇది భారీ షెడ్యూల్. దాదాపు 50 రోజుల పాటు షూటింగ్ అక్కడే ఉంటుందని సమాచారం. ఈ షెడ్యూల్ లో దీపికా పదుకొణే కూడా పాల్గొంటుంది.

**10 దేశాల్లో డ్రాగన్ :**

బన్నీ-దీపిక మధ్య కాంబినేషన్ సన్నివేశాలు చిత్రీకరించనున్నారు. బన్నీపై కొన్ని పోరాట సన్నివేశాలు కూడా చిత్రీకరించనున్నారుట. అలాగే యంగ్ టైగర్ ఎన్టీఆర్ కథానాయకుడిగా ప్రశాంత్ నీల్ దర్శక త్వంలో డ్రాగన్ తెరకెక్కుతోన్న సంగతి తెలిసిందే. ఈ సినిమా షూటింగ్ మొదలైన నాటి నుంచి ఇండి యాలోనే షూట్ జరుగుతోంది. ప్రస్తుతం కర్ణాటకలో కీలక సన్నివేశాలు చిత్రీకరిస్తున్నారు. ఈ షెడ్యూల్ అనంతరం ఫారిన్ షెడ్యూల్ మొదలవుతుందని సమాచారం. %-%డ్రాగన్%-% చిత్రీకరణ మొత్తం 10 దేశాల్లో ప్లాన్ చేసారు.


**క్లారిటీ వచ్చేది అప్పుడే:**

వాటిలో వివిధ ఎగ్జోటిక్ లోకేషన్లలోనే చిత్రీకరణ జరుగుతోంది. స్టోరీ డిమాండ్ మేరకు ప్రశాంత్ నీల్ ఎక్కడా రాజీ పడటం లేదు. సాధారణంగా నీల్ సినిమాలంటే విదేశీ షూటింగ్ ల కంటే సెట్స్ వేసి పూర్తిచేయడం అలవాటు. కానీ %-%డ్రాగన్%-% స్టోరీ విదేశీ లొకేషన్లను డిమాండ్ చేయడంతో? దేశాలు దాటుతున్నారు. విదేశీ షెడ్యూల్స్ లో భాగంగా నీల్ అక్కడ టీమ్ తో పని చేయనున్నారుట. ఎక్కువ రోజులు షూటింగ్ డేస్ ఉండటంతో స్థానికంగానే అవసరమైన స్టాఫ్ ని రిక్రూట్ చేసుకోవాలని ప్లాన్ చేస్తున్నారుట. మరి ఈ ప్రచారంలో నిజమెంతో ఆయ నిర్మాణ సంస్థలు ఓపెన్ అయితే గానీ క్లారిటీ రాదు.

## లారెన్ గాట్లీబ్ యొక్క ఫ్యాషన్ ఎంపికలు శైలి మరియు చక్కదనం మిక్స్



## కొత్తగా ఉన్నా ఆస్వాదిస్తున్నా



“చిత్రపరిశ్రమలో నేను ఇంకా చాలా దూరం ప్రయాణించాల్సి ఉంది. కానీ దాని కోసం వరుసగా సినిమాల్ని ఎంచు కుంటూ తొందరపడాల నుకోవట్లేద”ని అంటోంది అందాల తార కీర్తి సురేశ్. గ్లామర్ పాత్రలతో పాటు.. నాయికా ప్రాధాన్య చిత్రాలతో దక్షిణాదిలో మంచి క్రేజ్ సంపాదించుకున్న ఈ భామ.. గతేడాది ‘బేబీ జాన్’ సినిమాతో బాలీవుడ్‌లోకి అడుగుపెట్టిన సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలోనే తాజాగా ఓ మ్యాగజైన్‌కి ఇచ్చిన ఇంటర్వ్యూలో హిందీలో నటించడం గురించి మాట్లాడింది. “ఇది నా కెరీర్‌లో మరో ఉత్తేజకరమైన అధ్యాయం. నన్ను సవాలు చేసే పాత్రలు, కథల కోసం బాలీవుడ్‌లోకి కూడా అడుగుపెట్టాను. ఇక్కడ పనిచేసే విధానం, వారి సంస్కృతి ఇవన్నీ కొత్తగా ఉన్నాయి. వాటన్నింటి గురించి తెలుసుకుంటూ.. కొత్త విషయాలు నేర్చుకుంటూనే ఈ ప్రయాణాన్ని ఆస్వాదిస్తున్నా” అని అంది. నటనను వృత్తిగా ఎంచుకోవడం గురించి చెప్తూ..

“చిత్రపరిశ్రమలోకి అడుగుపెట్టే ముందు మా నాన్న గ్రాడ్యుయేషన్‌ను పూర్తి చేయాలని పట్టుబట్టారు. నేను కూడా దానికి అంగీకరించాను కానీ.. నటనపై ఉన్న ఆసక్తితో చదువులో ఫ్యాషన్ డిజైనర్ కోర్సును ఎంచుకున్నా” అని చెప్పుకొచ్చింది కీర్తి. ప్రస్తుతం ఈమె ఖాతాలో ‘రివాల్వర్ రీటా’, ‘కన్నెవెడి’ తదితర చిత్రాలున్నాయి.

PENSATTA TELUGU DAILY Printed, Published, Owned by CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 ,Publishe at D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 . And Printed at Chaitanya Vaaradhi printers, Do.No 2-99 Bharanikam, Paravada Anakapalli, Visakhapatnam- 531 021. Editor: CHITAMANENI ANIL KUMAR, D.NO 1-1, RAJULA ILLA PAKKANA, VENKATAPURAM, THANAM POST, MUNGAPAKA MANDAL, ANAKAPALLI VISHAKAPATNAM, ANDHRA PRADESH 531021 , Cell: 99853 15759, RNI. No APTEL/2023/87729, E-mail:anilchinthamneni@gmail.com